ప్రశ్నించే హక్కే...


# జనసేన

తెలుగు వార్తా పత్రిక

అమరావతి | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | శుక్రవారం 02 జూన్ 2023 | సంపుటి : 9 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : రూ. 3/- RNI NO : APTEL/2014/59326

Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.



2

## ద్వేషపూరిత ఎజెండాను బీజేపీ ప్రచారం చేస్తోంది

- ద్వితీయ శ్రేణి పౌరులుగా మారతామనే భయంతో ముస్లిలు ఓటు వేస్తున్నారు: అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ ఎంచుకున్న 'హిందుత్వ ఎజెండా' ఆ పార్టీకి లాభాలు తెచ్చిపెడుతోందని వెల్లడి
- ఇస్లాం ఎన్నటికీ ప్రమాదంలో పడబోదని, దేశమే ప్రమాదంలో ఉందని వ్యాఖ్య

# రైతులు బాగుండాలనే పెట్టుబడి సాయం

- చంద్రబాబుది ఓ కాపీ పేస్ట్ బతుకు..
- టీడీపీ మినీ మేనిఫెస్టోపై సీఎం జగన్ సెటైర్లు
- ఏపీ కురుక్షేత్రంలో డీబీటీ.. డీపీటీ మధ్యే యుద్ధం
- 52 లక్షల మంది రైతన్నలకు రూ. 3923.21 కోట్ల రైతు భరోసా సాయం
- మన పథకాలు.. పనులను కాపీ కొట్టిన చంద్రబాబు
- చంద్రాబాబుకు క్యారెక్టర్.. క్రెడిబిలిటీ రెండూ లేవు
- రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్నాం:
- 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం జగన్
- కర్నూలు జిల్లా పత్తికొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్న సీఎం



జనసేన ప్రతినిధి కర్నూల్

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఆ రైతు పంట వేసే నాటి నుంచి కోత కోసే వరకు ఏ రకంగానూ ఇబ్బంది పడకూడదని అన్ని వసతులను రైతు భరోసా కేంద్రం రూపంలో సొంతూళ్లోనే ఏర్పాటు చేశాం. నాడు వ్యవసాయం దండగ అని చంద్రబాబు విమర్శిస్తే.. నేడు అదే రైతన్నను రాజుగా నిలిపి వ్యవసాయాన్ని పండగలా మార్చాం. విత్తనాలు మొదలు పంట కోతల అనంతరం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడం వరకు మీ బిడ్డ ప్రభుత్వం రైతున్నల వెంటే ఉంటుంది. రైతున్నల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మీ బిడ్డ లక్ష్యం. మీ ప్రేమాను రాగాలకు రెండు చేతులూ జోడించి నమస్కరిస్తున్నాను.. సీఎం జగన్ ఏపీ కురుక్షేత్రంలో డీపీటీ.. డీబీటీ మధ్య యుద్ధం జరుగుతుందని.. మీ బిడ్డ ప్రభుత్వంలో పేదలు.. రైతన్నలకు మంచి చేయాలని చేస్తుంటే, అది - మిగతా2లో



## తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు

- తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు పునాది
- సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం
- దేశంలో హైస్పీడ్ రైళ్ల వ్యవస్థ కోసం చర్యలు
- విశాఖ-విజయవాడ-శంషాబాద్... విశాఖ-విజయవాడ-కర్నూలు మార్గాల్లో లైన్లు
- ఆరు నెలల్లో సర్వే పూర్తి చేయాలని రైల్వే బోర్డు నిర్ణయం

జనసేన ప్రతినిధి న్యూఢిల్లీ:

దేశంలో హైస్పీడ్ రైళ్ల రంగప్రవేశానికి అనువుగా పటిష్ఠమైన ట్రాక్ లను నిర్మించడంపై కేంద్రం దృష్టి సారించింది. ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్రం ఆసక్తి చూపుతోంది. విశాఖ-విజయవాడ-శంషాబాద్... విశాఖ-విజయవాడ-కర్నూలు మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలిపింది. ఆరు నెలల్లోగా సర్వే పూర్తి చేయాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు బీజం పడింది. రెండు రాష్ట్రాల - మిగతా2లో

## కర్ణాటకలో కుప్పకూలిన ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్

- స్వల్ప గాయాలతో బయటపడిన ఇద్దరు పైలట్లు
- శిక్షణ కార్యకలాపాల్లో భాగంగా బెంగళూరు ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుండి బయలుదేరిన విమానం
- చామరాజనగర్ సమీపంలోని భోగాపుర గ్రామంలో ప్రమాదం



2

## రాహుల్ గాంధీ గొప్ప ఫామ్‌లో ఉన్నారు

- అమెరికాలో రాహుల్ ప్రసంగాలకు మంచి స్పందన వస్తోందన్న సంజయ్ రౌత్
- ఎంపీగా అనర్హత వేటు పడినా పరిస్థితిని చక్కగా హ్యాండిల్ చేస్తున్నారని ప్రశంస
- విదేశాల్లో గతంలో మోదీ ఏం చేశారో.. రాహుల్ అదే చేస్తున్నారని వ్యాఖ్య



2



## పల్నాడు టీడీపీలో కలకలం ..

- చంద్రబాబును తిట్టిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారన్న కోడెల శివరాం
- సత్తెనపల్లి టీడీపీ ఇన్చార్జీగా కన్నా లక్ష్మీనారాయణ నియామకం
- కన్నా మూడు పార్టీలు మారి టీడీపీలోకి వచ్చారని శివరాం విమర్శ

జనసేన ప్రతినిధి పల్నాడు

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జీగా కన్నా లక్ష్మీనారాయణను ఆ పార్టీ అధినేత చంద్రబాబు నియమించిన సంగతి తెలిసిందే. దీంతో, వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా అనే విషయం స్పష్టమయింది. ఈ నేపథ్యంలో సత్తెనపల్లి టికెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల - మిగతా2లో


# ఆ మెడికల్ కాలేజీతో నాకు సంబంధం లేదు

- 2014లోనే మెడికల్ కాలేజీ డైరెక్టర్ గా తప్పుకున్నానన్న సుజనా చౌదరి
- తాను టీడీపీ కోవర్ట్ కాదని వ్యాఖ్య
- టీడీపీతో పొత్తు వ్యవహారాన్ని హైకమాండ్ చూసుకుంటుందని వెల్లడి
- బీజేపీ పెద్దలతో పవన్ కల్యాణ్ చర్చలు జరిపారు: సుజనా చౌదరి
- వచ్చే ఎన్నికల్లో పొత్తుతోనే ముందుకు సాగుతాయని ఆశాభావం
- ఈశాన్య రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి కేంద్రం ఎక్కువ సాయం చేసిందని వ్యాఖ్య
- మోదీ నిధులు ఇచ్చినా మూడు రాజధానుల పేరుతో జగన్ అభివృద్ధి నిలిపేశారని ఆగ్రహం



జనసేన ప్రతినిధి న్యూఢిల్లీ

దేశ వ్యాప్తంగా పలు మెడికల్ కాలేజీల అనుమతులను నేషనల్ మెడికల్ కమిషన్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. వీటిలో బీజేపీ నేత సుజనా చౌదరికి చెందిన మెడికల్ కాలేజీ కూడా ఉందనే వార్తలు వచ్చాయి. దీనిపై తాజాగా సుజనా చౌదరి స్పందించారు. చాలా సంస్థల్లో తాను డైరెక్టర్ గా ఉన్నానని ఆయన అన్నారు. గుర్తింపు రద్దయిన మెడికల్ కాలేజీ డైరెక్టర్ గా 2014లోనే తాను తప్పుకున్నానని చెప్పారు. ఆ మెడికల్ కాలేజీ పాలనా వ్యవహారాల్లో తనకు సంబంధం లేదని అన్నారు. కాలేజీల్లో ప్రమాణాలను పెంచే క్రమంలో, నిబంధనలను సరిగ్గా పాటించని కాలేజీల అనుమతులను రద్దు చేయడం మంచిదేనని చెప్పారు. తాను టీడీపీ కోవర్ట్ ను కాదని, బీజేపీ నాయకుడినని సుజనా చౌదరి అన్నారు. తన గురించి ఎవరో ఏదో అంటే స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఏపీలో బీజేపీ, జనసేన పొత్తులో ఉన్నాయని తెలిపారు. టీడీపీతో పొత్తు అంశాన్ని పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని చెప్పారు. - మిగతా2లో



2

## అమెరికాలో వ్యాపిస్తున్న హెచ్ఎంపీవీ వైరస్

- అన్ని వయసుల వారికి సోకుతున్న హెచ్ఎంపీవీ వైరస్
- యూఎస్ లో అన్ని ప్రాంతాల్లో విస్తరిస్తున్న వైరస్
- దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు

# రైతులు బాగుండాలనే పెట్టుబడి సాయం

- మొదటి పేజీ తరువాయి



భరించలేని చంద్రబాబు కడుపుమంటతో ఆ నిధులను తన బినామీలకు దోచుకో.. పంచుకో.. తినుకో.. పాలసీలో పంచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు మన పథకాలు.. పనులను కాపీ కొడుతున్నారని.. వైఎస్సార్ సీపీ పథకాలన్నీ కలిపి టీడీపీ మేనిపెస్టో పేరుతో చంద్రబాబు పులిహోరా కలిపారని.. బిస్మిల్లాబాత్ చేశారని సీఎం జగన్ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. సీఎంగా పనిచేసినంత కాలం ప్రజలకు ఏం మంచి చేయలేక.. ఇప్పుడు పొత్తల కోసం పాకులాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబుకు క్యారెక్టర్ ఒరిజినాలిటీ రెండూ లేవని సీఎం జగన్ విమర్శించారు. 1995లోనే సీఎం అయిన చంద్రబాబు నేటికీ ఒక్క ఛాన్స్ అని అడగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వైఎస్సార్ సీపీ మేనిపెస్టో సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు కష్టాలను తడిమి చూసి.. అదే ప్రజల గుండె చప్పుడుగా పుట్టిందని భావోద్వేగానికి లోనయ్యారు. కానీ చంద్రబాబు మెంటాలిటీ అది కాదని గెలిచే వరకు ప్రజలను బ్రతిమలడం గెలిచిన మేనిపెస్టోను చెత్తబుట్టలో పడేసి గెలిపించిన ప్రజలను వెన్నుపోటు పొవడమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ఐదో ఏడాది మొదటి విడత నిధుల విడుదల సందర్భంగా సీఎం జగన్ కర్నూలు జిల్లా పత్తికొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రూ. 5,500 పెట్టుబడి సాయాన్ని బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రైతన్నకు సేవ చేసే ఈ అవకాశం ఇచ్చిన దేవుడికి సదా రుణపడి ఉంటాను. రైతన్న ఏక్కడా ఇబ్బంది పడకూడదనే పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ఆర్ రైతు భరోసాతో అన్నదాతలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని.. ప్రస్తుతం 52,30,939 మంది రైతన్నల ఖాతాల్లోకి నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం రైతుల్ని మోసం చేసిందని. కానీ మీ బిడ్డ ప్రభుత్వం మొదటి నుంచి రైతులకు అండగా ఉంటోందని ప్రతీ రైతన్నకు రూ.61,500 సాయం అందించామని వివరించారు. మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్నామని, మేనిఫెస్టోలో ప్రకటించిన దాని కంటే ఎక్కువగా రూ.12,500కి బదులుగా ఏడాదికి రూ.13,500 రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నట్లు సీఎం జగన్ వివరించారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 31 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.

**ధాన్యం సేకరణకే రూ. 60 వేల కోట్లు ఖర్చు చేశాం.**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 3.09 కోట్ల టన్నుల ధాన్యం సేకరించినట్లు సీఎం జగన్ వివరించారు. ఈ ధాన్యం సేకరణలో ఏ ఒక్క రైతన్నను ఇబ్బంది పెట్టకుండా గ్రామాల్లోనే సేకరణ జరిగేలా చూశామని వివరించారు. ఈ నాలుగేళ్లలో ధాన్య సేకరణపై రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, రానున్న రోజుల్లో ధాన్యం సేకరణ ఖర్చు రూ. 77 వేల కోట్లకు చేరుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో గ్రామ స్థాయిలోని భూ వివాదాలతో రైతున్నలు చితికిపోయే వారని దీనికి పరిష్కారంగా సుమారు వందేళ్ల తర్వాత సమగ్ర భూసర్వే చేపట్టే భారీ కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. సమగ్ర భూసర్వేతో భూవివాదాలను పరిష్కరిస్తూనే చుక్కల భూములపై సర్వ హక్కులను మీ బిడ్డ ప్రభుత్వం రైతులకు ఇచ్చిందని గుర్తు చేశారు. అక్వా రైతులకు రూ. 2,967 కోట్లు సబ్సిడీ అందించామన్నారు. రైతులకు పగటి పూటే 9 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తూనే.. రూ.1,700 కోట్లతో ఫీడర్లను బలోపేతం చేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. రూ. 1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని, గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ సేవలను తేవడంలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మీ గ్రామానికే తీసుకొచ్చేందకు మీ బిడ్డ ప్రభుత్వం అడుగులు వేస్తోందని సీఎం జగన్ ప్రకటించారు.

**చంద్రబాబు పాలనలో ప్రతీ ఏటా కరువే..**

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రతి ఏటా కరువేరనని.. మన ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో కరువు లేదు.. వలసలు లేవని సీఎం జగన్ పేర్కొన్నారు. టీడీపీ పాలనలో కనీసం సగం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేవారని సీఎం జగన్ గుర్తు చేశారు. చంద్రబాబు కరువు కవలలుగా ఉన్నారని సీఎం జగన్ విమర్శించారు. గడిచిన నాలుగేళ్లలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని ఇదే మీ బిడ్డ పరిపాలనకు చంద్రబాబు పాలనకు తేడా అని సీఎం జగన్ వివరించారు.


## రాహుల్ గాంధీ గొప్ప ఫామ్‌లో ఉన్నారు:

- మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై శివసేన (ఉద్ధవ్) ఎంపీ సంజయ్ రౌత్ ప్రశంసలు కురిపించారు. అమెరికాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ప్రసంగాలకు అక్కడ మంచి స్పందన వస్తోందన్నారు. రాహుల్ ప్రసంగాలను పెద్ద సంఖ్యలో ప్రజలు వింటున్నారని, ఆయన గొప్ప ఫామ్‌లో ఉన్నారని అన్నారు. "సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ మాదిరి రాహుల్ గాంధీ గొప్ప ఫామ్ లో ఉన్నారు. ఎంపీగా అనర్హత వేటు పడి, తన అధికారిక బంగ్లాను ఖాళీ చేసినప్పటికీ, రాహుల్ గాంధీ పరిస్థితిని చక్కగా హ్యాండిల్ చేస్తున్నారు" అని అన్నారు. 2014కి ముందు, తర్వాత మోదీ ఏం చేశారో.. రాహుల్ గాంధీ కూడా దేశం బయట అదే చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అమెరికాలో రాహుల్ గాంధీ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత సంతతి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానిపై బుధవారం రాహుల్ విమర్శలు చేశారు. తాజాగా కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ లో ఆయన మాట్లాడారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తల్లో లోక్‌సభ సభ్యత్వం రద్దును ఎదుర్కోవాల్సి వస్తుందని ఊహించలేదని చెప్పారు. తర్వాత మాత్రం అది తనకు లభించిన పెద్ద అవకాశంగా భావించానని, రాజకీయాలంటే అలానే ఉంటాయని చెప్పుకొచ్చారు.

## అమెరికాలో వ్యాపిస్తున్న హెచ్‌ఎంపీవీ వైరస్



కరోనా మహమ్మారి ప్రభావం దాదాపుగా తగ్గిపోవడంతో యావత్ ప్రపంచం ఇప్పుడిప్పుడే హాయిగా ఊపిరి పీల్చుకుంటోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికాలో సరికొత్త వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ వైరస్ ను హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) అని పిలుస్తున్నారు. అమెరికాలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ఈ వైరస్ విస్తరిస్తోంది. చాలా మందిలో ఈ వైరస్ ఉందనే విషయాన్ని కూడా గుర్తించలేము. ఈ వైరస్ కు వ్యాక్సిన్ లేదు. ఈ వైరస్ అన్ని వయసుల వారికి సోకుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై ఈ వైరస్ ఎక్కువ ప్రభావం చూపుతుంది. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకిన వారికి జలుబు లక్షణాలు ఉంటాయి. రెండు నుంచి ఐదు రోజుల వరకు లక్షణాలు ఉంటాయి. ఆరోగ్యవంతులు వారంతట వారే రికవరీ అయ్యే అవకాశం ఉంది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారికి ఉంటాయి. కరోనా వైరస్ మాదిరే ఇది కూడా ఒక మనిషి నుంచి మరో మనిషికి వ్యాప్తి చెందుతుంది.

## ఏపీ ఫైబర్ నెట్‌లో సినిమా విడుదలైన తొలి రోజే ప్రదర్శన..

## ఏపీ ప్రభుత్వ నిర్ణయం సరికాదన్న నట్టి కుమార్

**ఈ విధానం ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ వ్యవస్థను నాశనం చేస్తుందన్న నట్టికుమార్**

**సినీ పరిశ్రమను సంప్రదించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్న**

**పోసాని కృష్ణ మురళిపై కూడా విమర్శలు**



కొత్త సినిమాలను విడుదలైన తొలి రోజే ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఫైబర్ నెట్ లో ప్రదర్శించాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమం రేపు విశాఖపట్నంలో జరగనుంది. ఈ నేపథ్యంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ నట్టి కుమార్ మాట్లాడుతూ ఫైబర్ నెట్ లో కొత్త సినిమాలు ప్రదర్శించడం కరెక్ట్ కాదని చెప్పారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సినిమా విడుదల రోజునే ఫైబర్ నెట్ లో చూపిస్తామని ప్రభుత్వం అంటోందని.. ఇది ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ వ్యవస్థను నాశనం చేస్తుందని అన్నారు. సినీ పరిశ్రమను, నిర్మాతల మండలిని, ఫిలిం ఛాంబర్ ను సంప్రదించకుండానే, జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయకుండానే ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని నట్టి కుమార్ ప్రశ్నించారు. తమ సినిమా ఇవ్వడానికి నిర్మాతలు ముందుకు రానప్పుడు ఈ విధానం ఎలా సక్సెస్ అవుతుందని అన్నారు. డిస్ట్రిబ్యూటర్స్ వ్యవస్థను నాశనం చేసే ఈ విధానాన్ని ఎక్కువ మంది నిర్మాతలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఏపీ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి సినీ రంగానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ... అందరి అభిప్రాయాలను తీసుకోకుండా ఈ విధానాన్ని ఆచరణలోకి తీసుకురావడం కరెక్ట్ కాదని అన్నారు.

## కర్ణాటకలో కుప్పకూలిన ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్



ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ కుప్పకూలింది. కర్ణాటకలోని చామరాజనగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో ఇద్దరు పైలట్లు ఉన్నారు. వారు సురక్షితంగా బయటపడ్డారు. ఇద్దరు పైలట్లలో ఒకరు మహిళా పైలట్. ఈ మేరకు వాయుసేన ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించారు. రోజువారీ శిక్షణ కార్యకలాపాల్లో భాగంగా వాయుసేనకు చెందిన కిరణ్ శ్రేణి విమానం బెంగళరులోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుండి బయలుదేరింది. ఈ క్రమంలో చామరాజనగర్ సమీపంలోని భోగాపుర గ్రామంలో బహిరంగ ప్రదేశంలో కూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు భూమిక, తేజ్ పాల్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో భారీ ట్విస్ట్.. అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డి

దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది.



కేసులో కీలక నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారారు. అప్రూవర్ గా మారడానికి తనకు అవకాశం ఇవ్వాలని ఆయన చేసిన అభ్యర్థనను ఢిల్లీలోని రోస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది. ప్రస్తుతం ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. ఆయన అప్రూవర్ గా మారిన నేపథ్యంలో కేసు విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నారు. ఈ కేసులో పెద్దపెద్ద వ్యక్తులపై అభియోగాలు ఉన్న నేపథ్యంలో, శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారడం ఆసక్తికరంగా మారింది. ఆప్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా చాలా రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేరు కూడా ఛార్జ్ షీట్ లో ఉంది. ఇప్పటికే కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు కూడా అప్రూవర్ గా మారిన సంగతి గమనార్హం.

## పల్నాడు టీడీపీలో కలకలం ..

- మొదటి పేజీ తరువాయి

శివప్రసాద్ కుమారుడు కోడెల శివరాం తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇంతకాలం పార్టీ కోసం పని చేస్తున్న తనను పక్కన పెట్టడంపై ఆయన బహిరంగంగానే అసహనం వ్యక్తం చేశారు. తాజాగా ఓ న్యూస్ ఛానల్ తో శివరాం మాట్లాడుతూ, కన్నా లక్ష్మీనారాయణపై విమర్శలు గుప్పించారు. పదవి ఇస్తే ఒక పార్టీ, ఇవ్వకపోతే మరొక పార్టీ అనేది కన్నా విధానమని విమర్శించారు. ఇప్పటికే మూడు పార్టీలను మారి చివరకు టీడీపీలోకి వచ్చారని దుయ్యబట్టారు. పార్టీ కోసం ప్రాణాలు త్యాగం చేసిన తన తండ్రికి, కన్నాకు పోలిక ఏమిటని ప్రశ్నించారు. ఒకానొకప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయం కోడెల వర్సెస్ కన్నా అన్నట్టుగా జరిగేదని... టీడీపీ కార్యకర్తలు, నేతలపై కన్నా కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేస్తుంటే... కోడెల శివప్రసాద్ అందరినీ కాపాడేవారని చెప్పారు. ఇదే కన్నా లక్ష్మీనారాయణ చంద్రబాబును కూడా ఏక వచనంతో సంబోధిస్తూ, దుర్భాషలాడారని అన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తులకు పదవులు ఇవ్వకపోయినా, గౌరవాన్ని మాత్రం తగ్గించకూడదని శివరాం అన్నారు. తనను నమ్ముకున్న వారి కోసం తాను నిలబడతానని, తన మద్దతుదారులు ఏ నిర్ణయం తీసుకున్నా దాన్ని శిరసావహిస్తానని చెప్పారు. చంద్రబాబు పిలిచి మాట్లాడతారని ఎదురు చూస్తున్నామని తెలిపారు. చంద్రబాబుకు తెలియకుండానే ఈ పరిణామాలు జరుగుతున్నాయని, తమకు చంద్రబాబు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని చెప్పారు. చంద్రబాబును కలిసేందుకు మూడేళ్ల నుంచి తాను, తన తల్లి ప్రయత్నిస్తున్నామని... అయనను కలవకుండా పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడ్డుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచే పోటీ చేసి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## ద్వేషపూరిత ఎజెండాను బీజేపీ ప్రచారం చేస్తోంది

దేశంలో మతపరమైన విభజన అంటూ ఏదీ జరగడం లేదని ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. దేశంలో మెజారిటీ ప్రజల్లో ద్వేషపూరిత ఎజెండాను బీజేపీ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. గురువారం ఓ జాతీయ న్యూస్ చానల్ నిర్వహించిన చర్చలో అసదుద్దీన్ మాట్లాడారు. "బీజేపీ ఎంచుకున్న 'హిందుత్వ ఎజెండా' ఆ పార్టీకి ఎన్నికలలో లాభాలు తెచ్చిపెడుతోంది. ముస్లిం వర్గానికి చెందిన వాళ్లు తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా మారతామనే భయంతో ఓటు వేస్తున్నారు" అని ఒవైసీ ఆరోపించారు. "ముస్లిం డోమ్స్ మాదిరి ఉన్నాయన్న కారణంతో తెలంగాణ సచివాలయాన్ని కూల్చివేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అంటున్నారు. తెలంగాణకు అమిత్ షా వచ్చినప్పుడల్లా.. 4 శాతం రిజర్వేషన్లు తొలగిస్తామని చెబుతున్నారు. ఇక్కడ రెండో వైపున ఎవరు మాట్లాడుతున్నారు. రెండు వైపులా సమానంగా ఉన్నప్పుడే పోలరైజేషన్ జరుగుతుంది. హిందుత్వ ఎజెండా వల్లే పోలరైజేషన్ జరుగుతోంది. అంతే తప్ప నా వల్ల కాదు" అని అన్నారు. "ఇస్లాం ఎప్పటికీ ప్రమాదంలో పడబోదు. దేశం, సామాజిక నిర్మాణం, రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నాయి" అని అసద్ అన్నారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పక్కన పూజారులు ఉండటాన్ని, రాజదండానికి ప్రధాని సాష్టాంగ నమస్కారం చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆయన ఒక మతానికి చెందిన ప్రధాన మంత్రినా? అని నిలదీశారు. కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని మత పండుగలా మార్చారని, ప్రధాని 'సూపర్ స్టార్'లా మారిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పైనా ఒవైసీ విమర్శలు చేశారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ముస్లింలపై దాడులు జరిగాయి. చంపేశారు కూడా. గుజరాత్ అల్లర్ల బాధితులకు కాంగ్రెస్ చేసిన సాయమేంటి? నేను కాంగ్రెస్ ను టార్గెట్ చేయడం లేదు. నిజాలు చెబుతున్నానంతే. 100 రామ మందిరాలు కట్టిస్తామని తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ చెబుతున్నారు" అని మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు...



- మొదటి పేజీ తరువాయి

అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లకు అవసరమైన సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం – విజయవాడ – తెలంగాణలోని శంషాబాద్ మధ్యలో మొదటిది, విశాఖపట్నం – విజయవాడ – కర్నూలు మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది. రెండు మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు ప్రవేశపెట్టేందుకు వీలుగా అవసరమైన టెక్నికల్ ఫీజబిలిటీనీ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. ఈ రెండు రైల్వే లైన్ల నిడివి మొత్తం 942 కిలోమీటర్లు. ఈ మార్గాల్లో గంటకు 220 కిమీ గరిష్ఠ వేగంతో రైళ్లు ప్రయాణించేలా రైల్వే లైన్లు నిర్మించనున్నారు. ఈ రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సాకారం కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొంతకాలంగా చొరవ చూపిస్తున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పలుమార్లు లేఖలు సమర్పించారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం తాజా సర్వేకు పచ్చజెండా ఊపింది. ఈ మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫీజిబిలిటీని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తర్వాత ప్రాజెక్టుపై ముందుడుగు పడనుంది. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలుమార్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విణి వైష్ణవ్‌ను కలిసి, లేఖలు సమర్పించారు. ఈ సూపర్‌ఫాస్ట్ రైల్వేలైన్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు చేకూరే లబ్ధి గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో (గరిష్టంగా 220 %ఎఐజూష్ట్ర% వేగంతో ప్రయాణించేలా) రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేను 6 నెలల్లో పూర్తిచేయనున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న కేంద్రప్రభుత్వం.. అనుసంధాతను మెరుగుపరిచే దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, వై-ఫైలు, రూ.30వేల కోట్ల విలువైన డబ్లింగ్, ట్రిప్లింగ్ లైన్లు, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను కేంద్రం తెలుగు రాష్ట్రాలకు అందించింది. వీటికి అదనంగా తెలంగాణలో వ్యాగన్ తయారీ %ఉ% ఓవర్‌హాలింగ్ కేంద్రాన్ని, ఎంఎంటీఎస్ (రెండోదశ), సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ, చర్లపల్లి టర్మినల్ వంటి ప్రాజెక్టులను కేంద్రం చేపడుతున్న సంగతి తెలిసిందే

## ఆ మెడికల్ కాలేజీతో నాకు సంబంధం లేదు

- మొదటి పేజీ తరువాయి



చట్ట ప్రకారం ఏపీకి చేయాల్సిన సహాయాన్నంతా కేంద్ర ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ఏపీలో బీజేపీ బలోపేతం కావడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.

**బీజేపీ పెద్దలతో పవన్ కల్యాణ్ చర్చలు జరిపారు: సుజనా చౌదరి**

పొత్తులకు సంబంధించి తమ పార్టీ అధిష్ఠానంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ చర్చలు జరిపారని బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి తెలిపారు. ఈ రెండు పార్టీలు వచ్చే ఎన్నికల్లో పొత్తుతోనే ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధిష్ఠానం ఏం చెబితే దానిని మేం అనుసరిస్తామని వెల్లడించారు. ఈశాన్య రాష్ట్రాలతో పోలిస్తే కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ కే ఎక్కువ సాయం చేసిందన్నారు. ఈ విషయమై ఎవరు చర్చకు వచ్చినా తాము సిద్ధమని సవాల్ చేశారు. రాజధాని కోసం ప్రధాని నరేంద్ర మోదీ నిధులు ఇచ్చినా మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రగతిని ఆపేశారన్నారు.ల ఏపీ విభజన చట్టంలోని అనేక అంశాలను మోదీ అమలు చేశారని, రాష్ట్రానికి నిమ్స్, విద్యా సంస్థలు, జాతీయ రహదారులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో అసమర్థ పాలన వల్ల ఏపీలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా ఇవ్వలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. అమరావతిని అభివృద్ధి చేయకుండా ముఖ్యమంత్రి జగన్ నాశనం చేశారన్నారు.

## ముందస్తు అయినా, వెనకస్తు అయినా టీడీపీదే గెలుపు..

ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై టీడీపీ నేత బుద్ధా వెంకన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చచ్చే వరకు టీడీపీలోనే ఉంటానని చెప్పిన తమ్మినేని... వైసీపీలో చేరిన తర్వాత ప్రజల సొమ్ము తిని పందిలా బలిశారని అన్నారు. ఇప్పుడు బురద పందిలా మారి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని ఓటమి ఖాయమని... అంకుశం సినిమాలో రామిరెడ్డి మాదిరి ఆముదాలవలస రోడ్డుపై తమ్మినేని రోడ్డు మీద ఉండాల్సి వస్తుందని అన్నారు. చంద్రబాబునే ఫినిష్ చేస్తానని అంటావా? నీకు బుద్ధి ఉందా? అని మండిపడ్డారు. తల్లి పేరు చెప్పుకుని అవినాశ్ రెడ్డి బెయిల్ తెచ్చుకున్నారని బుద్ధా వెంకన్న అన్నారు. వివేకా హత్య కేసులో అవినాశ్ కంటే జగనే ఎక్కువ భయపడుతున్నారని చెప్పారు. జనాల దగ్గరకు డేరాలు కట్టుకుని వెళ్లే జగన్ డేరాబాబా అని ఎద్దేవా చేశారు. ముందస్తు ఎన్నికలు వచ్చినా, వెనకస్తు ఎన్నికలు వచ్చినా గెలిచేది టీడీపీనే అని చెప్పారు.

# 52 బీసీ కులాల ఐక్యతతో చంద్రన్నకు పాలాభిషేకం

**బీసీ రక్షణ చట్టం పై బీసీ సంఘాలు హర్షం వ్యక్తం**

**తన తండ్రి మరణ కారకులకే రాజ్యసభ సీటు...?**





**కాకినాడ రూరల్, జనసేన ప్రతినిధి జూన్ 1 :** మహానాడు ఒక డ్రామా అని చిలక పలుకులు పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి కి.. ఆనాడు తండ్రి మరణిస్తే ముఖ్యమంత్రి పీఠం కోసం సంతకాలు సేకరించినప్పుడు... తన తండ్రి మరణానికి ప్రముఖ వ్యాపార సంస్థ కారణమని చెప్పుకుని తిరిగే ఆయనే అధికారులకు వచ్చిన వెంటనే రాజ్యసభ సీటు ఇచ్చిన ఘనుడు అని కాకినాడ రూరల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. గురువారం నాడు కాకినాడ రూరల్ మండలంలోని వలస పాకల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కాకినాడ పార్లమెంట్ %ఎచీఖజ% ప్రధాన కార్యదర్శి తాతపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో బీసీ కులాల ఐక్యత సంఘాల ప్రతినిధులతో పాలాభిషేకం నిర్వహించారు.ముందుగా బీసీ కులలైన శెట్టిబలిజ, యాదవ్, గౌడ, కొప్పుల వెలమ, రజక, అగ్నికుల క్షత్రియ, దాసరి, వాడబలిజ, మత్స్యకార, కుమ్మరి, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ్, నాయి బ్రాహ్మణ్, పూసల, జంగాల, తూర్పు కాపు, ఉప్పర, సూర్య బలిజ, సేనాపతులు, గంగిరెడ్లు, కరికాల భక్తులు, పెరిక, గవర తదితర కులాల ప్రతినిధులు ప్లకార్డులను పట్టుకుని తమ తమ బలాన్ని బలగాన్ని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీలు ఇచ్చారు. వారందరినీ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పార్టీ కండువాలతో అభినందించారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు జరిపితే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయనాడు.. డ్రామా నాడు అంటూ చిలక పలుకులు పలుకుతున్నారని, మహానాడుకు వచ్చిన అశేష జనం సందోహం చూసి ఓర్వలేకే పేర్లు పెడుతున్నారన్నారు. చంద్రబాబు ఎన్టీ రామారావు వెన్నుపోటు పొడిచారని మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి ఆనాడు తండ్రి మరణిస్తే తాను ముఖ్యమంత్రి పీఠం కోసం సంతకాలు సేకరించిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి ఒక ప్రముఖ పారిశ్రామిక వేత్త కారణమని ఆనాడు ఆంధ్రప్రదేశ్ ప్రజలను నమ్మబలికిన అతను అధికారం చేపట్టిన తర్వాత రాజ్యసభ సీటు ఇచ్చిన మహా నాయకుడు..మాయగాడు అని అభివర్ణించారు. రాష్ట్రంలో 85% ఉన్న బీసీ ఎస్సీ మైనార్టీ సంఘాలను వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను విడదీసి ఒకరికి చైర్మన్ పదవి ఇచ్చి పబ్బం గడిపారన్నారు. వాటి వలన కులాలకు ఒరిగేదేమీ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో కులాల వారీగా ఆదరణ పథకం ద్వారా అనేక రకాలుగా ఆదుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మహానాడులో మినీ మేనిఫెస్టో రిలీజ్ చేస్తే వాటికి జగన్ బృందం గగ్గోలు పెడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా రూపొందించడం తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది అన్నారు.బీసీలకు రక్షణ చట్టం కల్పించడం మరోసారి తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతిక నిరూపించుకుందన్నారు.

**93 బీసీ కులాల ఐక్య వేదిక నాయకుడు**


... మాకిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని ఎన్నో ప్రభుత్వాలను బీసీలు కోరిన కలగానే మిగిలిపోయిందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మహానాడులో బీసీలకు రక్షణ చట్టం కల్పించడంపై తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడతామని బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. రాష్ట్రంలో 136 బీసీ కులాలు ఎటువంటి ఆర్థిక ఎదుగుదల లేకుండా ఉన్నారని, వారిని ప్రతి రాజకీయ పార్టీ ఓటర్ల గానే చూస్తున్నారన్నారు. బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశమే అన్నారు. బీసీలకు జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తారనే ఉద్దేశంతో అధికారం కట్టబడితే కార్పొరేషన్లను పెట్టి ఆ సంఘాల నుండి ఒక్కొక్కరికి మూర్చ బిల్లా మెడలో వేసినట్లు చైర్మన్ పదవి ఏరగా చూపడం వారికి కార్యాలయాలు కనీసం కుర్చీలు కూడా లేకుండా చేశారన్నారు.వారందరూ ఎప్పుడు ఎప్పుడు జగన్మోహన్ రెడ్డికి చరమగీతం పాడదామని చూస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలోని రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని బీసీ సంఘాలు భావించడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని విజయం సాధించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. బీసీ రక్షణ చట్టంతో బీసీ లందరూ ఏకతాటిపై తెలుగుదేశం పార్టీ వెంట నడిచే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలుగుదేశం పార్టీ విజయానికి కలిసికట్టుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి రామకృష్ణ మట్టా ప్రకాష్ గౌడ్ గుల్లిపల్లి శ్రీనివాస్ 93 బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ చొక్కా జగన్ కాకినాడ రామారావు మిరపల ప్రకాష్ జిక్కి అప్పన్న నర్సింగరావు పంపన బుజ్జి దొమ్మేటి వెంకటరమణ మరుకుర్తి తేజ పండూరి జయకృష్ణ గుబ్బల సత్తిబాబు గుబ్బల శివ గంటా రమణ పిల్లి వెంకటేశ్వరరావు కింతాడ శేఖర్ బొజ్జ భవాని సాంబశివరావు గాయత్రి పిల్లి విజయ్ గోపాల్ పెంకె వీరబాబు పడమటి వీరబాబు కేశబోయిన ఏడుకొండలు కొల్లుబోయిన అచ్యుత్ ఫణీంద్ర బాదం వరలక్ష్మి గరికిన పెద్దరాజు యాసలపు కన్నా సత్తిరాజు కాకినాడ రావడం నియోజకవర్గం బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అవతరణ దినోత్సవం



**పుట్టపర్తి జనసేనబ్యూరో, జూన్ 01:**పుట్టపర్తి ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ నందు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 17 వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి గ్రామీణ బ్యాంక్ శాఖ ఆవరణంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పుట్టపర్తి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీ రేటుకు అత్యధిక బంగారు రుణములు అతి తక్కువ సమయంలో మంజూరు చేయుచున్నామన్నారు అదేవిధంగా హౌసింగ్ లోన్లు విద్యా రుణాలు వ్యాపార రుణాలు మహిళా సంఘాలకు అప్పు పంట రుణాలు వ్యవసాయ అనుబంధ రుణములు కూడా త్వరితగతిన మంజూరు చేస్తున్నామని తెలియజేశారు మరియు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇస్తున్నామని మరియు మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూ పీ ఐ అన్ని రకములైన డిజిటల్ బ్యాంకింగ్ సదుపాయాలు కలవని చెప్పారు ఈ సందర్భముగా బ్యాంకు అందించుచున్న సేవల గురించి ఖాతాదారులు సంతృప్తిని వ్యక్తపరిచారు ఈ సమావేశంలో పుట్టపర్తి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి సత్యనారాయణ గౌడ్ ఫీల్డ్ ఆఫీసర్ పి సుబ్బిరెడ్డి డిప్యూటీ మేనేజర్ నాగార్జున వెంకటేశ్వర్లు క్యాషియర్ సి హెచ్ వీరాస్వామి నాయుడు ఆధార్ ఆపరేటర్ మాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అప్పలరాజు పుట్టిన రోజున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు




**కాకినాడ జిల్లా, జగ్గంపేట , జనసేన ప్రతినిధి,జూన్ 1:** రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై కేక్ కట్ చేయించి ఎస్వీఎస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి తాళ్లూరు జి య్యన్న స్వామి గుడిలో, జగ్గంపేట శిరిడి సాయి గుడిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మజ్జిగ పంపిణీ మరియు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి అనేకమంది అప్పలరాజు కు పరోక్షంగా ప్రత్యక్షంగా సోషల్ మీడియా వేదికగా అనేకమంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సందక రాఘవ, మారిశెట్టి భద్రం, మంగరౌతు రామకృష్ణ, పోతుల మోహనరావు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు జంపన సీతారామచంద్ర వర్మ, గునిపే భరత్, ముండ్రు ఎర్రబాబు,, వేములకొండ జోగారావు, వైభోగుల కొండబాబు యాదవ్, సాంబతుల చంద్రశేఖర్, వైబోగులు శ్రీనివాస్ యాదవ్, నాండ్ల చిరంజీవి, కురుమల్ల నాగేశ్వరరావు, సలాపు నలమహారాజు, పిల్లా అర్జున్ సారథి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# క్రమశిక్షణతో విద్యనేర్చి ప్రపంచ విజేతలు కండి

**ఉచిత వేసవి బడి ముగింపు సమావేశంలో వక్తలు పిలుపు**





**హిందూపురం:జనసేన ప్రతినిధి, జూన్ 01:** ప్రపంచంలో చదువుకు మించిన సంపద లేదని క్రమ శిక్షణ విద్య నేర్చి ప్రపంచ విజేతలు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజనగర్ లో శ్రీ మార్గదర్శి విద్యానికేతన్ యాజమాన్యం కె.సాయికళ-కె మాళప్ప దంపతుల ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూపు సభ్యులు శ్రీధర్ గౌడ్, భగీరథ నవీన్ చంద్ర, బి.అంజప్ప సౌజన్యంతో నిర్వహించిన 25 వ సం.పు ఉచిత వేసవి బడి ముగింపు సమావేశం ఆ పాఠశాల కరస్పాండెంట్ కె.మాళప్ప ఆధ్యక్షతన గురువారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎసి యన్ సిల్క్స్ యజమాని ఎ సి నాగరాజు హాజరయ్యారు. ఆయనలో పాటు దాత బి.అంజప్ప,డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, యోగ టీచర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యతోనే సకల సంపదలు వనకూరుతాయని, మంచి జ్ఞానవంతుగా సమాజంలో గుర్తింపు పొందుతారని,తోటి మానవునికి సాయపడే గుణం లభిస్తుందని, అటువంటి విద్యను ప్రతి ఒక్కరూ అభ్యశించాలని సూచించారు.25 సం.రాలుగా మార్గదర్శి విద్యానికేతన్ ఉచిత వేసవి బడి నిర్వాహుకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతులు పేద విద్యార్థులకు వేసవి సెలవులలో అన్ని అంశాలు తర్ఫీదునివ్వడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. అనంతరం విద్యార్థులకు ధృవపత్రాలు పంపణీ చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. దాతలకు దుశ్శాలువాలతో సన్మానం చేశారు. విద్యార్థులకు వై.కళ్ళాయమ్మ, శివజ్యోతి-సూర్యనారాయణ, ప్రేరణ- భరత్ కుమార్ కుటుంబ సభ్యులు తీపి వంటకాలతో చేసిన భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిఐటి దయానంద్,నాగిరెడ్డి, ఆర్ వి మెలోడీస్ రాజు, సింగర్ గణేష్, సాయిరామ్ చంద్ర, హనుమంతు, ఉపాధ్యాయులు దాస్, బి యస్ కుమారి, మమత, తేజేశ్వరి, సాయి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పట్టణ ప్రజలు తది తదితులు హాజరయ్యారు.

## మాది పేదల ప్రభుత్వం, పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వం



**గన్నవరం, జనసేన ప్రతినిధి, జూన్ 1:** గన్నవరం నియోజకవర్గం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జనరంజక పాలనకు నాలుగేళ్ల కార్యక్రమం లో గన్నవరం ఎం పీ పీ అనగాని రవి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా కరోనా వచ్చి దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైన సందర్భంలో కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపకుండా మాది పేదల ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వం అని నిరూపించు కున్న ఏకైక ముఖ్యమంత్రి మా జగన్మోహనరెడ్డి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజబెత్ రాణి , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం అధ్యక్షులు పడమట సురేష్ , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం కన్వీనర్ నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం జె సి ఎస్ కన్వీనర్ కైలే శివకుమార్ , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఉంగుటూరు మండలం అధ్యక్షులు గుడిసె బాలస్వామి , మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు షైక్ అబ్దుల్ కలామ్ , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా మహిళా విభాగ సంయుక్త కార్యదర్శి కూరటి అరుణ కుమారి , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చీమట శ్రీనివాసరావు ,బిసి సెల్ నాయకులు లుక్కా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సర్నాల ఆంజనేయులు , ఎస్ సి సెల్ నాయకులు సీమయ్య , ఎం పీ టీ సీ సభ్యులు చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు .

# రాయలసీమ రైతు ద్రోహి జగన్ :కాలవ ధ్వజం



**రాయదుర్గం జనసేన టౌన్ ప్రతినిది న్ జూన్1:**ఎన్నికల సమయంలో రాయలసీమ ప్రజల మనోభావాలను రెచ్చగొట్టి, అధికారంలోకొచ్చిన జగన్ రెడ్డి నాలుగేళ్లుగా సీమ భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం సాయంత్రం ఆయన రాయదుర్గంలో తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. సీమ కరవును శాశ్వతంగా పారదోలుతానని ప్రగల్బాలు పలికిన సీఎం. సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తిగా నిలిపివేసి ఈప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నాడన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలో రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాల్లో జమచేసే బటన్ నొక్కుడు కార్యక్రమాన్ని పచ్చిదగాగా ఆయన అభివర్ణించారు. రూ.32వేల కోట్లతో ప్రారంభిస్తానన్న రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం గురించి ఎందుకు మాట్లాడలేదని కాలవ ప్రశ్నించారు. రాయలసీమలో సభ పెట్టిన జగన్ రెడ్డి హంద్రీ-నీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. రెండేళ్ల కిందట రాయదుర్గానికి వచ్చి ఆరు వారాల్లో 900ఎకరాల భూమిని సేకరించి భైరవాని తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు పనులను పరిగెత్తిస్తానని నమ్మబలికాడన్నారు. ఉంతకల్ రిజర్వాయరును పూర్తి చేస్తానని మాయమాటలతో ప్రజల్ని మోసం చేశాడన్నారు. సీమ ప్రజలను వంచిస్తున్న జగన్మోహన్ రెడ్డికి నేడు మరోసారి మాయమాటలు చెప్పడానికి మనసెలా వచ్చిందని ప్రశ్నించారు. ప్రజల డబ్బుతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు ఈనాడు, ఈటీవీ ఏబీఎన్, టివి5 యజమానులను తిట్టిపోయడమేమిటని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్తున్న రైతు భరోసా కన్నా ముందే చంద్రబాబు అన్నదాత సుఖీభవ పేరుతో ఒక్కో రైతుకు రూ.15 వేలు ఇచ్చారన్నారు. దాదాపు 55 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద సాయమందించామన్నారు. కేంద్రం ఏడాదికి రైతులకు అందిస్తున్న రూ.6వేలు తానే ఇస్తున్నానని రైతుల్ని మోసం చేస్తున్నాడన్నారు. ఒక్కో రైతుకు రూ.7500 సాయం ఇస్తూ రూ. 13500గా ప్రచారం చేసుకోవడం జగన్ రెడ్డికే చెల్లిందన్నారు. నాలుగేళ్లలో ఎంత మంది రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు రాయితీ కింద అందించారో, రాయలసీమలో ఎన్ని ఎకరాలకు దు వే చరమ గీతం పాడటానికి సీమ ప్రజలు, ముఖ్యంగా రైతులు సిద్ధంగా ఉన్నారని కాలవ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, మాజీ చేనేత డైరెక్టర్ ట%శీ%కశాల హనుమంతు పాల్గొన్నారు.

# మదనపల్లె మున్సిపాలిటీ వ్యవహారాలలో శాసనసభ్యులు జోక్యం ఎక్కువైంది

**ఆర్ జె వెంకటేష్ విమర్శలు..**




**అన్నమయ్య జిల్లా, జనసేన ప్రతినిధి, జూన్ 01:**మదనపల్లి పట్టణ మున్సిపాలిటీ లో వర్గ విభేదాల కారణంగా మున్సిపల్ సమావేశం అజెండా ఖరారు అయిన తర్వాత వాయిదా పడిందన్న విషయం ప్రముఖ పత్రికలలో వార్తలుగా రావడం దురదృష్టకరమైన విషయమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాస్తవానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆక్ట్ ప్రకారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ కి సర్వ అధికారాలు ఉంటాయని మున్సిపల్ సమావేశంలో కేవలం ఎక్స్ అఫిషియో సభ్యునిగా మాత్రమే స్థానిక శాసనసభ్యులు కొనసాగుతారని మున్సిపాలిటీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గురించి తగు సూచనలు చేసి ప్రభుత్వము నుండి నిధులు మంజూరు చేయించడానికి శాసనసభ్యులు ప్రయత్నించాలని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం అధికార వికేంద్రీకరణ ద్వారా స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులకు అధికారాలు దాఖలు పడతాయని దాని ప్రకారం పంచాయితీలలో గ్రామ సర్పంచ్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షత వహిస్తారని తగు నిర్ణయాలు తీసుకోవడానికి అజెండా నిర్ణయిస్తుందని తెలిపారు. కానీ వీటికి భిన్నంగా మదనపల్లె పట్టణ మున్సిపల్ పాలన వ్యవహారాలలో శాసనసభ్యులు జోక్యం ఎక్కువైందని కేవలం ఇద్దరు ముగ్గురు కౌన్సిలర్లకే అధిక ప్రాధాన్యతనిస్తూ వారి వార్డులకు నిధులు అధికంగా మంజూరు చేస్తున్నారని మిగిలిన అధిక శాతం మంది అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డులకు మొండి చేయి చూపిస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయని ఇది మంచి పద్ధతి కాదని అధికారంలో ఉన్న నాయకులకి సమదృష్టి ఉండాలని సమన్వయంతో పాలన చేయాలని అన్నారు. ఇటీవల నేతిగుట్లపల్లి ప్రాజెక్టు వద్ద రైతుల సమావేశంలో శాసనసభ్యులు నవాజ్ భాష మాట్లాడుతూ ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు అడ్డుపడుతున్నారని చెప్పడం సిగ్గుచేటని ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు ఎలా అడ్డుపడుతాడని నిజానికి ప్రాజెక్టులు కట్టడానికి తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని కేవలం కాంట్రాక్టులు ద్వారా లబ్ధి పొందడానికి ప్రాజెక్టులు కట్టుకున్నట్లుగా ఉందని ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసిన తర్వాత రైతులకు పరిహారం ఇవ్వలేదని రైతులు రోడ్ల మీద కొచ్చి వైసీపీ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ ప్రారంభించినందుకు రైతులు గ్రీన్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి స్టే తెచ్చారని పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు లు అక్రమంగా నిర్మిస్తున్న దృష్ట్యా ఎన్జీటీ 100 కోట్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరిందని దానిమీద ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్లారని అక్కడ కూడా న్యాయస్థానం ప్రభుత్వమే తక్షణం 25 కోట్లు చెల్లించాలని ఆదేశించారని వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు నాయుడు పై బురద చల్లడం ఎంతవరకు సబబు అని ఆర్ జె వెంకటేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బద్దిల రాజన్న, నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, రమణ పాల్గొన్నారు..

## ఏపీజేయూ జిల్లా కార్యదర్శిగా ఏడుకొండలు



**నరసాపురం జనసేన, ప్రతినిధి,జూన్1:**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయూ) పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పమ్మి ఏడుకొండలు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీజేయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే వెంకటవేణు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఏడుకొండలు ఆంధ్రజ్యోతి, వార్త, సూర్య దిన పత్రికలలో రిపోర్టర్ గా పని చేసి ప్రస్తుతం వజ్రభారతి దిన పత్రికకు ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఏపీజేయూ పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఏడుకొండలు ను ఏపీజేయూ జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణ భగవాన్ తో పాటు పలువురు పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు అభినందించారు.

ప్రశ్నించే హక్కే...
జనసేన
తెలుగు వార్తా పత్రిక

# సంపాదకీయం

## సహస్రాబ్దుల అస్తిత్వం తెలంగాణకు సొంతం

పాత రాతి యుగం నుండి ఉనికిని కలిగి, పూర్వ రాతి యుగపు ఆవాసాలకు నిలయమై, షోడశ మహా జన పథాలలో, దక్షిణ ప్రాంత ఏకైక ఆశ్మక జన పథాన్ని అంతర్భాగంగా కలిగి, అఖండ భారతావనిలో, ప్రత్యేక స్థానం పొందింది తెలంగాణ ప్రాంతం. రామాయణ–మహాభారత కాలానికి చెందిన చారిత్రక ఆనవాళ్ళున్న ప్రదేశమిది. బుద్ధుని కాలాన బోధన్ ప్రాంత పాలకునిగా సుజాతుడు ఉన్నట్లు, బుద్ధుని సమకాలికుడైన బావరి, బాదన కుర్తిలో స్థిరపడినట్లు, మత్స్య పురాణ ఆధారంలో మంజీరా నది ప్రస్తావన, పైఠాన్ రాజధానిగా, ఉత్తర.... దక్షిణాలకు ప్రధాన మార్గాన్ని కలిగిన "ములక" రాజ్యం గోదావరి నది హద్దు వరకూ విస్తరించినట్లు, మగధ సామ్రాజ్యం బల పడ్డాక, ఆశ్మక సైతం, మగధలో, విలీనమైనట్లు చరిత్రకారులు నిరూపించారు. నందుల కాలానంతరం, మౌర్యుల హయాంలో పర్యటించిన, చైనా యాత్రికుడు మెగస్తనీసు పేర్కొన్న, 30 బలిష్ట దుర్గాలలో కదంబాపూర్, బోధన్, పిధుండ, ముషిక, ధూళికట్ట, పెద్దబొంకూర్, ఫణిగిరి, కొండాపూర్, శాతవాహన చక్రవర్తుల తొలి రాజధాని కోటిలింగాల, చోటుచేసుకోవడాన్ని బట్టి ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది.

శాతవాహనుల అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన రాజ్యం లేకపోగా, ఇక్ష్వాకుల పాలనలో తూర్పు ప్రాంతాలు విజయపురి రాజధానిగా, వాకాటుల ప్రారంభ కాలంలో ఉత్తర తెలంగాణ ఉండగా, ప్రవర సేనుడి కాలాన తెలంగాణ మొత్తం రాజన్యుల ఏలు బడికి రాగా, తరువాతి "విష్ణుకుండినుల జన్మభూమి తెలంగాణయే" అని ప్రఖ్యాత చారిత్రక పరిశోధకుడు బి. ఎన్. శాస్త్రి నిరూపించారు. బాదామి చాళుక్యుల పాలనలో తెలంగాణ మొత్తం ఉండగా, రాష్ట్రకూట, బాదామి చాళుక్య, చోళ, కాకతీయ, కుతుబ్ షాహీల ఏలు బడులలో, ఎన్నో ఒడిదుడుకులు అనుభవించి, తన ఉనికి చాటుకుంది ఈ నేల. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛా వాయువులను పీల్చ లేకపోయింది. 1948 సెప్టెంబర్ 17న పోలీసు చర్య ఫలితంగా, తెలంగాణ విమోచనోద్యమానికి ముగింపుగా భారతావనిలో అంతర్భాగమైంది. 1724 – 1948 మధ్యకాలంలో 224 ఏళ్ల పాటు, ఎనిమిది తెలంగాణ జిల్లాలు, ఐదు మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం, మూడు భాషలలో కొనసాగింది. 1948 సెప్టెంబర్ 13న పోలీసు చర్య నేపథ్య ఫలితంగా మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ లొంగి పోవడంతో, హైదరాబాద్ రాష్ట్రం భారత ప్రభుత్వ పాలనలో విలీనమైంది. వరంగల్ నుండి కొంత ప్రాంతం, గోదావరి జిల్లాల నుండి భద్రాచలం, దండకారణ్య ప్రాంతం వేరు చేస్తూ ఖమ్మం జిల్లాను రూపొందించారు. 1948 నుండి 1952 వరకు ప్రజాస్వామ్య ప్రభుత్వం లేని కారణాన, మిలిటరీ సివిల్ అధికారుల పాలనలో, ఇంగ్లీష్ భాష రాదన్న సాకుతో, మదరాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతం నుండి, ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి, అధిక సంఖ్యాకులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది. నిజాం పాలనలో ఉత్తరాది వారికి ఉద్యోగాలలో పెద్ద పీట వేసిన నేపథ్యంలో, స్థానికులకు ఉపాధి ఆకాశాలు దక్కాలని 1910 – 1918 మధ్యకాలంలో ప్రజలు ఉద్యమించడంతో, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1919లో ముల్కీ నిబంధనలు ప్రవేశ పెట్టారు.1956లో ఆంధ్ర, హైదరాబాద్ ప్రాంతాలు విలీనమయ్యాక, వలసలు మరింత అధికమైనాయి. స్వార్థ రాజకీయాల ఫలితంగా, ముల్కీ నిబంధనలు అమలు కాని స్థితిలో, 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతమైంది. 1969 జనవరి 5న తెలంగాణ ఉద్యోగులు.... ఖమ్మం జిల్లా పాల్వంచలోని థర్మల్ స్టేషన్లో పనిచేస్తున్న ఉద్యోగులలో అధికులు ఆంధ్రా వారు కావడంతో నిరసనలకు దిగారు. "తెలంగాణ రక్షణ సమితి" ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు. ఉద్యమం లోనికి ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులు ప్రవేశించారు. జనవరి 13న ఉస్మానియాలో "తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి" రూపుదాల్చింది. మెడికల్ విద్యార్థి మల్లికార్జున్ ను నాయకునిగా ఎన్నుకున్నారు. జనవరి 20న తొలిసారి విద్యార్థులపై కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం "జస్టిస్ భార్గవ కమిటీ"ని వేసింది. జనవరి 22న తెలంగాణ రక్షణల అమలుకు జీవో జారీ అయింది. ఫిబ్రవరి 28 లోగా నాన్ ముల్కీ ఉద్యోగులను తిరిగి పంపుతామని, జీవో ను నిర్లక్ష్యం చేసే అధికారులపై, కొరడా ఝుళిపిస్తామని, ప్రభుత్వం హెచ్చరించింది. జనవరి 24న సదాశివపేటలో జరిగిన కాల్పులలో 14 మంది మరణించారు. గాయపడి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందిన 17ఏళ్ల శంకర్ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైనాడు. కాల్పులకు నిరసనగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాజీనామా చేశారు. జూన్ 4న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హైదరాబాద్ వచ్చి, విద్యార్థి, ప్రజాసమితి నేతలతో చర్చలు జరిపారు. ఉద్యమంలో 369 మంది అసువులు బాసినా, మృతుల సంఖ్య 57 అని అధికారులు పేర్కొన్నారు. ప్రజాబలం అండగా, విద్యార్థుల ఉద్యమాల ఫలితంగా, 1971లో 12 లోక్ సభ సీట్లలో పదకొండింటికి సాధించిన తెలంగాణ ప్రజా సమితి (టి పి ఎస్) ఇందిరా గాంధీతో చర్చల అనంతరం కాంగ్రెస్ లో విలీనమైంది. 1979 లో హైదరాబాద్ నుండి రంగారెడ్డి జిల్లా ఆవిర్భావం జరిగింది. తరువాత కేసిఆర్ 2001 ఏప్రిల్ 21 నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, డిప్యూటి స్పీకర్ పదవికి రాజీనామా సమర్పించి 2001 ఏప్రిల్ 27న నూతనంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినాదంతో "తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు". తొలిదశ తెలంగాణ ఉద్యమం, మలిదశలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ప్రారంభించిన కార్యక్రమాలు కేసీఆర్ని ప్రభావితం చేశాయి.2001లో కొత్తగా ఉత్తరాఖండ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు తెలంగాణ ఏర్పాటు ఏమీ అసాధ్యం కాదన్న అభిప్రాయం ఏర్పరిచింది.మలి దశలోకి అడుగుపెట్టిన తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ తెరాస స్థాపన అన్నది రాజకీయమైన వ్యక్తీకరణ అయింది. తెరాసను స్థాపించిన 20 రోజులకు 2001 మే 17న కరీంనగర్ లో "తెలంగాణ సింహగర్జన" పేరిట భారీ బహిరంగ సభ ఏర్పరిచి, తెలంగాణను రాజకీయ పోరాటం ద్వారా సాధిస్తామని ప్రకటించారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర లక్ష్య సాధనతో "తెరాస", భూమికగా, వివిధ వర్గాల సహకారంతో ఉద్యమాన్ని నడిపారు. తెలంగాణకు జరిగిన జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ వాసులకు వివరించి, చైతన్యవంతులను చేసే ఈ కార్యక్రమంలో క్రమానుగతంగా సఫలీకృతులయ్యారు. 2009 నవంబరు 29న కేసీఆర్ తెలంగాణ సాధన లక్ష్యంగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. చేపట్టడానికి కరీంనగర్ నుండి సిద్ధిపేట దీక్షాస్థలికి బయలు దేరుతుండగా, మధ్యలో కరీంనగర్ దగ్గరలోని అలుగునూరు వద్ద పోలీసులు అరెస్టుచేసి, ఖమ్మం పట్టణానికి తరలించారు. అదే రోజున పోలీసులు దీక్ష భగ్నం చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించి 29, 30 తేదీల్లో బంధించారు. 30న జైల్లోనే నిరాహార దీక్ష కొనసాగించడంతో అక్కడ నుంచి ప్రభుత్వాసుపత్రికి కేసీఆర్‌ని తరలించారు. 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లు యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది. 2010లో లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు 6 ప్రధాన సిఫార్సులు చేసింది. 2009 డిసెంబర్ 3న ప్రారంభమైన మలి దశ ఉద్యమంలో, ఆత్మ త్యాగం చేసిన తొలి అమరుడు శ్రీకాంతాచారి. కేసిఆర్ కార్య దీక్షకు తోడుగా, 2011లో ఏర్పాటైన "రాజకీయ ఐక్య కార్యాచరణ సమితి" (పొలిటికల్ జేఏసీ) సహకారంతో విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, కార్మికులు, కుల సంఘాల బాధ్యులు పోరాటంలో దూకారు. ఆత్మబలిదానాలు, సబ్బండ వర్ణాల ఆకాంక్షలు బహిర్గతమై, అధికార కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చేసిన ఆందోళనతో, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. "సకల జనుల సమ్మె", "మిలియన్ మార్చ్" ఆందోళనలు, ఉధృతం అయినాయి. 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సోనియా గాంధీ మార్గ నిర్దేశంతో, తెలంగాణ రాష్ట్రం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసి, 2013 అక్టోబర్ 3న కేంద్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది.2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.

# అనంతపురంలో మొబైల్ హెల్త్ చెకప్ క్యాంపు ప్రారంభం

**సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే పోలీసు ధ్యేయం**

**ప్రజల మొబైల్ ఫోన్లలో ఫ్రీగా వైరస్ తొలగించి డాటాను సురక్షితం చేయాలని సరికొత్త పోలీసు సేవలు.**

**ముఖ్య అతిథులుగా అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలు**

**అనంతపురం జనసేన ప్రతినిధి జూన్ 01:** సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే పోలీసు ధ్యేయమని అనంతపురం రేంజ్ డి.ఐ.జి అమ్మిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలోని క్లాక్ టవర్ సమీపంలో జిల్లా పోలీసుశాఖ ఈరోజు నిర్వహించిన " మొబైల్ హెల్త్ చెకప్ క్యాంపు" ను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలసి డి.ఐ.జి ప్రారంభించారు. ప్రజల మొబైల్ ఫోన్లలో అనుకోకుండా ప్రవేశించిన వైరస్ ను ఫ్రీగా తొలగించి డాటాను సురక్షితం చేయాలనే సంకల్పంతో ఈ సరికొత్త పోలీసు సేవలను అందుబాటులోకి తెచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఐ.జి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరికీ మొబైల్ ఫోన్ అవసరం. ఫోన్ వాడే సమయంలో ఒక్కోసారి తెలియకుండా వైరస్ చొరబడి విలువైన డాటా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోయి అనేక మోసాలు జరిగే వీలుంది. ఈనేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజల మొబైల్ ఫోన్లలోని వైరస్ తొలగించడం,వారి డాటాను సురక్షితం చేయాలని మొబైల్ హెల్త్ చెకప్ క్యాంపు ఏర్పాటు చేశాం. మొబైల్ ఫోన్ , లాప్ టాప్, కంప్యూటర్ ,తదితర ఎలెక్ట్రానిక్ వస్తువులు వాడే సమయంలో అనుకోకుండా మాల్ వేర్ వచ్చే అవకాశముంది. దాని వల్ల సిస్టం స్లోగా నడుస్తుంది. ఒక్కోసారి హ్యాక్ కూడా కావచ్చు. వైరస్ చేరిందనని గుర్తిస్తే తొలగించవచ్చు. ఒక్కోసారి కనపడకుండా వైరస్ చేరుతుంది. అలాంటి సందర్భాలలో ఏమైనా అనుమానాలు ఉంటే సైబర్ కవచ్ ద్వారా మొబైల్ హెల్త్ చెకప్ పోలీసుల ద్వారా ఫ్రీగా



చేయించుకునే వెసలుబాటు కల్పించాం. ప్రజలందరూ వినియోగించుకోండి.ఇక్కడ తెలుసుకున్న అంశాలను మీ మిత్రూలు, కుటుంబ సభ్యులకు తెలియజేయండి. ప్రతీ సోమవారం స్పందనకు వచ్చే పిటీషనర్లు, వారి సహాయకులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. మున్ముందు ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ సరికొత్త సేవలు గురించి అవగాహన చేయనున్నాం. గ్రామ మహిళా పోలీసుల ద్వారా క్షేత్ర స్థాయికి తీసికెళ్లి ప్రజలకు అవగాహన చేస్తామని డి.ఐ.జి తెలియజేశారు.

**మొబైల్ లో వైరస్ ఫ్రీ చేయడానికి నాలుగు కౌంటర్లు**

ఈ క్యాంపు నందు మొబైల్ లో వైరస్ ఫ్రీ చేయడానికి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొబైల్ ఫోన్లను స్కాన్ చేసి వైరస్ లను గుర్తించడంలో సుశిక్షితులైన సిబ్బంది,సిస్టంలు, వీటికి పెద్ద టి.విలను అనుసంధానించి డిస్ప్లే ఉంచారు. వైరస్ ఉందో లేదో తెలుసుకోవడానికి వివిధ




కళాశాలల విద్యార్థులు భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. వీరి మొబైల్స్ ప్రత్యేక కౌంటర్ల వద్ద స్కాన్ చేయించి వైరస్ లు తొలగించుకోవడం మరియు ఒకే మొబైల్ నంబర్ తో వేర్వేరుగా ఎవరో దొంగగా వాడుతున్న విషయాలు వెల్లడయ్యాయి. ఇలా నివృత్తి చేసుకోవచ్చు :- మొబైల్ వాడేటప్పుడు మీకు తెలియకుండానే వైరస్ ప్రవేశించినట్లు అనుమానమున్నా, లోన్ యాప్స్ ఇన్స్టాల్ సమయంలో డేటాను సైబర్ నేరస్తులు తస్కరించి ఉన్నారని భావించినా, ఒకే ఐ.డి ప్రూఫ్స్ ద్వారా రెండో సిమ్ ను ఎవరైనా దొంగచాటుగా వాడుతున్నారని సంకించినా, వాట్సాప్ ను హ్యాక్ చేశారని సందేహమున్నా, ఇలాంటి సమస్యలకు నివృత్తి చేసుకోవచ్చు.ఈకార్యక్రమంలో డి.ఐ.జి తో పాటు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీలు ఆర్. విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, సి.ఐ లు శివరాముడు, కత్తి శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ నాయక్ , ఎం ఎస్ ఎం టెక్నాలజీ ఎం.డి మణికంఠ గౌతం, టెక్నికల్ వింగ్ ఎస్సై సుధాకర్ యాదవ్ , ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా నాడు నేడు పనులు పూర్తి కావాలి

**పూర్తయిన పనుల బిల్లులు వెంటనే అప్లోడ్ చేయాలి**

**రీ ఓపెన్ తర్వాత విద్యార్థుల నమోదు, హాజరు ఖచితంగా ఉండేలా చూడాలి**

**నాడు నేడు పనులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

**జనసేన న్యూస్ విజయనగరం :** పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా నాడు నేడు పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. టాయిలెట్స్, కిచెన్ షేడ్స్, మేజర్ మైనర్ రేపైర్స్ పనులన్నీ వచ్చే పది రోజుల్లో వేగంగా జరగాలని, పిల్లలు వచ్చే నాటికి పనులన్నీ పూర్తి చేయాలనీ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఎం.ఈ.ఓ లు, డి.ఈ లు, ఎ.ఈ లతో నాడు నేడు పనుల పురోగతి పై కలెక్టర్ మండల వారీగా సమీక్షించారు. లేబర్ , సిమెంట్ లేని చోట పక్క మండలాల నుండి సర్దుబాటు చేసుకోవాలని, పనులు ఎట్టి పరిస్థితుల్లో ఆగకూడదని అన్నారు. పనులన్నీ పేరెంట్స్ కమిటీ లతోనే జరగాలని స్పష్టం చేసారు. గత సమీక్ష 15 రోజుల క్రితం జరిగిందని, ఈ 15 రోజుల్లో కొన్ని మండలాల్లో ఎలాంటి పురోగతి కనపడ లేదని, ఇలాగె ఉంటె చర్యలు తప్పవని అన్నారు. సిబ్బంది లేరని, సిమెంట్ లేదని కథలు చెప్పొద్దని, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకుల తో పనులు చేయించాలని అన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను వెంట వెంటనే అప్లోడ్ చేయాలనీ అన్నారు. ఎం.ఈ.ఓ లు ఈ పది రోజుల్లో వారి పరిధి లోనున్న అన్ని పాఠశాలలను సందర్శించి పనుల తీరు పై దృష్టి పెట్టాలని అన్నారు. వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పనులు వేగంగా జరిగేల చూడాలని సూచించారు. పాఠశాలల ప్రారంభం తర్వాత విద్యార్థుల నమోదు, రోజు వారీ హాజరు పరిశీలిస్తానని , విద్యార్థుల హాజరు ఖచితంగా ఉండాలని అన్నారు. అదే విధంగా డ్రాప్ ఔట్ల వివరాలను కూడా దగ్గర పెట్టుకోవాలని , రెగ్యులర్ గా బడికి పిల్లలు వచ్చేలా చూసే బాధ్యత టీచర్ల దేనని అన్నారు. మధ్యాహ్న భోజనం క్వాలిటీ , మెనూ తప్పనిసరిగా పాటించాలని, తనిఖీల్లో నేను కూడా భోజనం చేస్తానని అన్నారు. తాగు నీరు, టాయిలెట్స్ అన్ని స్కూల్స్ లో ఉండాలని అన్నారు. సబ్జెక్టు టీచర్స్ విద్యార్థులకు బోధించేతప్పుడు వారికి ఆసక్తి కలిగేల బోధించాలని, ఏ తరగతి లోనైనా ఏ విద్యర్థినైన రాండమ్ గా చదివిస్తానని, విద్యార్థులు చదవలేకపోయిన, ప్రశ్నలు చెప్ప లేకపోయినా సంబంధిత ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని అన్నారు. 10 వ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత చెందేలా మొదటి రోజు నుండే ప్రణాళికా బద్ధంగా బోధించాలని అన్నారు. వచ్చే ఏడాది ఫలితాలు మెరుగుపడాలని అన్నారు. ఈ సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకే గడపగడపకు మన ప్రభుత్వం



**యు. కొత్తపల్లి జనసేన ప్రతినిధి జూన్ 2 కాకినాడ జిల్లా:**గడపగడపకు మన ప్రభుత్వం ఉప్పాడ సచివాలయం 3 సమీపంలో గురువారం నిర్వహించారు .గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధిని గురించి వివరించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు .ఈ సందర్భంగా పెండెందొరబాబు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయని దీనిలో ఎటువంటి సందేహాలు లేవన్నారు . సచివాలయాలు గ్రామ వార్డులు ఏర్పడ్డాక ప్రజలకు అన్ని సేవలు సక్రమంగా అందుతున్నాయన్నారు . అమ్మ ఒడి విద్యా దీవన, వంటి అన్ని పథకాలు లబ్ధిదారులకు వర్తించేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సేవలు ఎనలేనివి కొనియాడారు . నియోజవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని దీనికి నాయకులు కార్యకర్తలే పార్టీకి బలం పేర్కొన్నారు . అనంతరం పది లక్షల రూపాయలతో నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే దొరబాబుశంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్రహాం లింకన్ , సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాన్ , ఎంపీటీసీలు , వైకాపా నాయకులు సానా నాగు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు , సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు .

# గడప గడపలో సమస్యలు విలువ కాపు గుండెల్లో దడ దడ

**మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**



**బొమ్మనహాల్ జనసేన ప్రతినిధి జూన్ 1:** నాలుగేళ్ళ అసమర్థ పాలనలో ప్రజలకు ఇసుమంతైనా మేలుచేయని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి గడప గడపలో సామాన్యుల నుండి తీవ్ర వ్యతిరేకత, చీత్కారాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం ఆయన బొమ్మణహాల్ మండలం, ఎల్బీ నగర్ లో విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను ఎమ్మెల్యే అడుగడుగునా తుంగలో తొక్కాడన్నారు. ప్రజల్లోకి వెళ్లడానికి ధైర్యం లేక పోలీసులను అడ్డుపెట్టుకొని పేదలపైన, ప్రజలపైన దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడన్నారు. "కాపు" నకు రాబోయే ఎన్నికల్లో టికెట్ రాదన్న భయంతో తూతూ మంత్రంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. "కాపు" ఏ గ్రామానికి వెళ్లినా పెద్దఎత్తున ప్రజలు ముఖ్యంగా దళితులు, బీసీలు అతనిపై తిరగబడుతున్నారన్నారు. ఇటీవల కనేకల్లు మండలం, బ్రహ్మసముద్రంలో టిడిపి కార్యకర్త వన్నూరుస్వామిని సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించాడన్నారు. దర్గాహొన్నూరులో టిడిపి మైనార్టీ కార్యకర్త రఫీ తనతో ఫోటో దిగకపోతే నీ హొటల్ ను పీకేస్తానంటూ బెదిరించాడన్నారు. నిన్నటి రోజున గోవిందవాడలో దశాబ్ద కాలంగా బిసిలు వేసుకున్న వాము దొడ్లను వైసీపీ నాయకులు ఆక్రమించారని, నాలుగేళ్లుగా మాకు సంక్షేమ పథకాలు అందలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, అలాగే ప్రమాదంలో చనిపోయిన వ్యక్తికి భీమా పరిహారం రాలేదని నిలదీసిన ఆ గ్రామ ప్రజలపై ఎమ్మెల్యే కాపు సమస్యలు చెబితే "చెప్పుతో కొడుతానని" తూలనాడాడన్నారు. ప్రజలను బెదిరించాడానికి, గ్రామాల్లో అలజడులు సృష్టించడానికి, టిడిపి కార్యకర్తలను దూషించడానికె ఎమ్మెల్యే అయ్యావా అంటూ కాలవ సూటిగా ప్రశ్నించారు. పనికిరాని, దద్దమ్మ ఎమ్మెల్యేగా "కాపు" రాయదుర్గం చరిత్రలో నిలిచిపోతాడాని విమర్శించారు. నాలుగేళ్ల "కాపు" పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొన్న కాపు ఏ ముఖం పెట్టుకొని సిగ్గు లేకుండా ప్రజల్లోకి వెళ్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఫోటోలు, వీడియోలు తీస్తున్న విలేకర్లను బెదిరిస్తూ ఇంకా ఎన్నేళ్లు పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజల్లో తిరుగుతావు కాపు రామచంద్రారెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బుద్ధి తెచ్చుకొని, వంకర టింకర రాజకీయాలకు స్వస్తి పలికి సక్రమంగా నడవాలని కాలవ హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు నిన్ను చిత్తు చిత్తుగా ఓడించి, బళ్లారికి సాగన%శీ%పాడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు బలరామి రెడ్డి, హనుమంత రెడ్డి, రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ ట%శీ%శాల హనుమంతు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెంకటేశులు, క్లస్టర్ ఇంఛార్జీ ధనుంజయ్య, గోరంట్ల వెంకటేశులు, మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, రాము, లింగప్ప, గోపి, చిన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లమీద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని వినతి



**మేడ్చల్ జనసేన ప్రతినిధి:**మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో ఇళ్లపై నుండి ఉన్న విద్యుత్ వైర్లను, హై టెన్షన్ వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, సెక్రటరీ క్రాంతి లకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గౌడవెల్లి గ్రామంలోని తమ ఇళ్లపై నుండి విద్యుత్ వైర్లు, హై టెన్షన్ వైర్లు వెల్లడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి ఉందని, విద్యుత్ వైర్ల వల్ల ఇళ్లపైకి ఎక్కలేక పోతున్నామని తెలిపారు. ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానంద్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, రాజక సంఘం అధ్యక్షులు ఈగపతి, నాయకులు రవిందర్ గౌడ్, గ్రామ సోసల్ మిడియా అధ్యక్షులు మలిగె శివ, రజక సంఘం నాయకులు శ్రీను, సురయ్య, దేవేందర్, యాదగిరి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత త్రాగు నీరు సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు

### ప్రజా సమస్యలను గాలికి వదిలి పెద్దాపురం కొండలపై దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే : కొండబాబు

**కాకినాడ, జనసేన, ప్రతినిధి, జూన్ 1:**నెల రోజుల కాలంగా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాకినాడ నగర ప్రజలకు అప్రశుభ్రత త్రాగునీరు సరఫరా అవుతున్న అధికారులలో గానీ, ప్రజా ప్రతినిధులలో ఎటువంటి చలనం లేదని, మురుగు నీరు సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చలగాటం ఆడుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. దుమ్మల పేట, పర్లోపేట, సంజయ్ నగర్, పలు ప్రాంతాల్లో నెలరోజుల కాలంగా అపరిశుభ్రత త్రాగునీరు సరఫరాపై స్థానిక మహిళలు వాటర్ పైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న మురుగు నీరు బిందులు, వాటర్ బాటిల్ తో పరలోవపేట, ఏఎంజీ స్కూల్, వాటర్ ట్యాంక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టగా సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారణకై కార్పొరేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నెల రోజుల కాలంగా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నగర ప్రజలకు అప్రశుభ్రత త్రాగునీరు సరఫరా అవుతున్నా నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని, గత సంవత్సర%శీ% ఇదే ప్రాంతంలో అపరిశుభ్రత తాగునీరుతో అనేకమంది డెంగ్యూ వ్యాధి బారిన పడడం జరిగిందని, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మే 5 వ తేదిన రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ నందు గడపగడపకి తిరుగుతూ కాకినాడ నగరంలో అపరిశుభ్రత త్రాగునీరు సరఫరా అవుతుందని నా దృష్టికి వచ్చిందని దీనిపై కార్పొరేషన్ అధికారులతో మాట్లాడటం జరిగిందని రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కారం చేయుడం జరుగుతుందని తెలిపి మరల మే 7 వ తేదీన అదే ప్రాంతంలో గడపగడపకు తిరుగుతూ కార్పొరేషన్ వాటర్ పైప్ లైన్ ద్వారా అందించే త్రాగునీరు మురుకు నీరుగా వస్తుందని స్థానికులు తెలపగా ఆ సమస్యకు పరిష్కారం చేసి శుభ్రతమైన నీరు అందించడం జరుగుతుందని అబద్ధాలు పలికి వెళ్లిపోయాడని, నెల రోజులు కావస్తున్న నేటికీ సమస్యకు పరిష్కారం కాలేదని, పెద్దాపురం కొండలను గుల్ల చేసి దోచుకోవడం పై ఉన్న శ్రద్ధ దృష్టి ఎమ్మెల్యే ద్వారంపూడికి కాకినాడ నగర ప్రజా సమస్యలపై లేదని, ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో సుభ్రతమైన



త్రాగునీరును అందించుట కొరకు అనేక ప్రతిష్ట చర్యలు చేపట్టడం జరగగా, నేడు ఆ చర్యలు గాలికి వదిలేసి కార్పొరేషన్ నిధులను ఏరకంగా దోచుకోవాలో పై దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తుమ్మల సునీత రమేష్, ఓమ్మి బాల కామేశ్వరరావు, తుమ్మల రమేష్, తుమ్మల కొండలరావు, కసింకోటి చంద్రశేఖర్, ఎరుపిల్లి రాము, గంపల లక్ష్మణరావు, తిరిది ఎల్లయమ్మ, చోడిపిల్లి సతీష్, మూగు రాజు, గదుల సాయిబాబా, అంబటి చిన్న, మాదే ఆంద్రియ, నిద్రబింగి సత్తిబాబు, యాదవ శ్రీను, లక్ష్మయ్య, బుంగా నాగరాజు, వానపల్లి పోలీస్, పోలిపల్లి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో లో ఫిర్యాదు




**జనసేన ప్రధాన ఘట్కేసర్ జూన్ 1 :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీలో శ్రీనిధి కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,తెలంగాణ రాష్ట్ర పరిధిలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రభుత్వం యూనివర్సిటీలకు ఆమోద బిల్లు గవర్నర్ తిరస్కరించిన కూడా శ్రీనిధి కళాశాల యూనివర్సిటీ గా ఎలాంటి ఆమోదం రాకుండానే విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి, విద్యార్థి జీవితాలను అగం చేస్తున్న వివిధ ఇంజనీరింగ్ యూనివర్సిటీ ల పై ఈరోజు ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి గారికి దీనిపై %చీూఖ×% రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్,టిపిసిసి లీగల్ జాయింట్ కన్వీనర్ పలదుగు అమరేందర్ రెడ్డి,%దీ% బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు నగేష్ గౌడ్,ఘనపూర్ సర్పంచ్ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రుప్ సింగ్ నాయక్,%ూు% సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్,%చీూఖ×% అధ్యక్షుడు శివాజీ. తీసుకోవాలని కోరారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదు తెలంగాణ విషాద ఉత్సవాలు-బీర్ల ఐలయ్య

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను చేసే అర్హత కాంగ్రెస్ పార్టీ కే ఉంది



**(యాదాద్రి భువనగిరి జనసేన ప్రతినిధి జూన్ 1 )**తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్యబ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను జరిపే అర్హత కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఈ దశాబ్ది ఉత్సవాలు కావు ఇది విషాద ఉత్సవాలని అన్నారు.దశాబ్ద కాలంలో అన్ని విషయాల్లో అన్ని వర్గాల వారికి కేసీఆర్ మోసం చేశారన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు.ఈ తొమ్మిది ఏళ్ల ఈ కేసీఆర్ పరిపాలనలో పేద,మధ్య,దళిత,మైనార్టీ వర్గాలను అన్ని రకాలుగా మోసం చేశారని తెలిపారు.రాష్ట్రం వస్తేనే చాలు అన్న కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తా అని చెప్పి దళిత ముఖ్యమంత్రి చేయకపోవడం, ఇప్పుడు దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని చెప్పి,దళిత బంధు ఇస్తానని చెప్పి మరోసారి మోసం చేయాలనుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా రైతులను నట్టింట ముంచేసాడని ఆరోపిస్తూ రైతుల రుణమాఫీ చేయలేదని అన్నారు.మైనార్టీ లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ మాట ఊసే లేదని అన్నారు.ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పినమాటలు మరిచిపోయారని తెలిపారు.మిషన్ భగీరథ మిషన్,కాకతీయ పేరు మీద పెద్ద ఎత్తున డబ్బులు దండుకొని వచ్చే ఎలక్షన్లలో ఖర్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డాడు.కేసీఆర్ మీకు చిత్త శుద్ధి ఉంటే ఈ ఆరు నెలల్లో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

# జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం సింహం ముందు పిచ్చి కుక్క మొరిగినట్లు.. ఎమ్మెల్యే కాపు

**రాయదుర్గం జనసేన ప్రతినిధి జూన్ 1:**కాలవ శ్రీనివాసులు జగన్మోహన్ రెడ్డి గారిని విమర్శించడం సింహం ముందు పిచ్చి కుక్క మొరిగినట్టుగా ఉంది. అని ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కావు రామచంద్ర రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వ్యవసాయం గురించి మాట్లాడడమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. రైతు రుణమాఫీ అంటూ రైతులను మోసం చేయడం తోటే ప్రారంభమైన తుప్పు నాయుడుగారి పరిపాలన రైతు రుణాలు మాఫీ అని మోసం చేశారు, రైతన్నలు బ్యాంకులో కుదువబెట్టిన బంగారం విడిపిస్తామని మోసం చేశారు, రైతులు విద్యుత్ బిల్లులు తగ్గించమంటే బషీర్బాగ్లో పిట్టలను కాల్చినట్టు కాల్చి రైతు రక్తం తాగారు, రైతుల కోసం 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తామని దివంగత మహానేత రాజశేఖర రెడ్డి గారు ప్రకటిస్తే కరెంటు తీగల పైన బట్టలు ఆరేసుకోవాలని ఎగతాళి చేసిన ఈ చంద్రబాబు, చంద్రబాబు నాయుడు గారి దరిద్రపు పాలనలో కరువు కాటకాలతో వ్యవసాయం గిట్టక రుణభారాలు మోయలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే డబ్బుల కోసం



చస్తున్నారని అవమానపరిచిన దొంగ ఈ చంద్రబాబు. వ్యవసాయం దండగ అని తానే స్వయంగా తన ఆత్మకథలో రాసుకున్న ఈ చంద్రబాబు లేదా అతని తొత్తు ఈ మురికి కాలువ వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందిఅన్నారు.ఈ దరిద్రపుగొట్టు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కరువు కాటకాలతో రైతులు తల్లడిల్లిపోవడం తప్ప రైతులు జీవితాలు బాగుపడవు. చంద్రబాబు ఉన్నంతకాలం వర్షాలు లేక పంటలు పండక సాగునీరు లేక తాగునీరు లేక కరువుతో ప్రజలు అల్లాడిపోయారు అలాంటి సంక్షోభాన్ని కూడా అవకాశం గా మార్చుకున్న పచ్చ దొంగలు రెయిన్ గన్ ల పేరుతో వందల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. చంద్రబాబు నాయుడు తన జీవితాంతం ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేయడం తప్ప ఎప్పుడూ ఏ ప్రాజెక్టును పూర్తి చేసిన పాపాన పోలేదు రైతుల పేరుతో దోపిడీ చేసి లక్షల కోట్లు దోచుకోవడం తప్ప రైతులకు ఏ రోజు ఏ మంచి చేయలేదు.అన్నీ తెలిసిన ప్రజలను ఇంకా ఎంతకాలం మోసం చేస్తారు ఇంకా ఎంతకాలం ఈ వీధి నాటకాలు ఆడతారు ఇకపై మీ ఆటలు సాగవు ప్రజలు అన్నీ తెలుసుకున్నారు మీ డ్రామాలు అర్థం చేసుకున్నారు మీ దోపిడీని తెలుసుకున్నారు మీకు చెల్లు చీటీ ఇచ్చేశారు.నిన్ను నమ్మం బాబు... అంటూ రాష్ట్ర ప్రజలు అంటున్నారు.బై బై బాబు అన్న రాష్ట్ర ప్రజలు ఇప్పుడు గుడ్ బాయ్ బాబు అని అంటున్నారు కాబట్టి అధిక ప్రసంగాలు మాని ఇక ఇక రాజకీయాలు మాని విశ్రాంతి తీసుకోండి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చేసుకోవాలో జనానికి తెలుసు జనాన్ని నమ్ముకున్న జగనన్నకు తెలుసు అర్థం చేసుకోండి.కాపు రామచంద్రా రెడ్డి. ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు.

## సమస్యల పరిష్కారం కోసం ఐక్య పరిరక్షణ సమితి



సమస్యల పరిష్కారం కోసం 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐక్య పరిరక్షణ సమితి' ని ఏర్పాటు చేసినట్లు సమితి గౌరవ అధ్యక్షులు కెబిఆర్ నాయుడు తెలిపారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ నిర్మాణం కోసం పరిరక్షణ సమితి కృషి చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విజయవాడలో కలిసి కోనసీమ రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు వెంటనే విడుదల చేసే విధంగా ముఖ్యమంత్రికి తెలియజేయాలని తాము కోరామన్నారు.అలాగే రైల్వే లైన్ కు భూసేకరణ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పెద్దిరెడ్డి కి విజ్ఞప్తి చేశామని నాయుడు తెలిపారు. ధరలు పతనంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కోనసీమ కొబ్బరి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించుకుని మార్క్ ఫెడ్ ద్వారా కొబ్బరికాయలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని నాయుడు డిమాండ్ చేశారు.

ఇకపై తాము కోనసీమలో ఏ సమస్యపై అయినా తమ ఐక్య పరిరక్షణ సమితి పోరాడుతుందని నాయుడు తెలిపారు.ఈ సమావేశంలో ఐక్య పరిరక్షణ సమితి అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, మాజీ ఎంపీ ఏజెవీబి మహేశ్వరరావు,నల్లా పవన్ కుమార్,వంటెద్దు బాబి,యార్లగడ్డ రవీంద్ర, పత్తి దత్తుడు, దేవరపల్లి రాజేంద్రప్రసాద్, రెడ్డిబాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు, కుడుపూడి శ్రీనివాసరావు, అయ్యల భాస్కరరావు, గుత్తాల డీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల భూకబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది

### వైకాపా పాలనలో ఆఖరికి దేవుడి మాన్య భూములకు కూడా రక్షణ లేకుండా పోతోంది

### టీడీపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల

### రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ .






**సత్యసాయి జిల్లా,, జనసేన బ్యూరో జూన్ 01:** గోరంట్ల మండలం బూదిలి గ్రామంలోని పొలం లో సర్వే నెంబర్ 531 లో కోటిలింగేశ్వర స్వామి ఆలయమాన్యం భూమి 4 ఎకరాల 9 సెంట్లు వైసిపి నాయకులు కబ్జాకు ప్రయత్నించారు కబ్జాకు ప్రయత్నిస్తున్న భూములను పరిశీలించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి సవితమ్మ అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం యొక్క అభివృద్ధిని మరచి వైసీపీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వైసిపి నాయకులకు ఇదే ఆఖరి చాన్స్ అని స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ మరియు అతని సోదరులు అండదండలతో వైసీపీ నాయకుల భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో ధరణి నాగప్ప భార్య బసమ్మ 1943లో భూమిని కొనుగోలు చేశారు ,ఆమెకు సంతానం లేకపోవడంతో ఆమెకు చెందిన 4 ఎకరాల 84 సెంట్లు భూములను కోటిలింగేశ్వర స్వామి దేవాలయం ధూప దీప నైవేద్యం కోసం 1950 సంవత్సరంలో వీలునామ ద్వారా



రిజిస్ట్రేషన్ చేయించింది. ఇందులో 75 సెంట్ల భూమి 2015 విద్యుత్ సబ్ స్టేషన్ కు ఇవ్వగా మిగిలిన భూమి విలువ సుమారు 5 కోట్ల పైనే విలువ ఉంది ,ఈ భూమిపై కన్నేసిన శంకర నారాయణ బినామీలు స్థానిక వైసిపి నాయకులు ప్రభుత్వ పెద్దల అండ దండలతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పొలంలో బండరాళ్లు పాతి ఆక్రమించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమని వెంటనే ఈ వైసీపీ నాయకులు ఆగడాలు రెవెన్యూ అధికారులు ఆపాలని లేని పక్షములో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, టిడిపి నాయకులు కార్యకర్తలు, కోడలు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వరప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నేతలు



**జనసేన ప్రతినిధి, అయినవిల్లి, జూన్ 1:**అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో ప్రముఖ రాజకీయవేత్త మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి వర ప్రసాద్ రావు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను అంబాజీపేట మండల జనసేన నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరావు,మండల అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ,పితాని రామకృష్ణ,సాకా బాబుజి,తోట బాబి,కొప్పినీడి సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఏపీఐఐసీ చైర్మన్ .మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్ జనసేన ప్రతినిధి జూన్ 1:**కనేకల్ మండలం జక్కలవడికి గ్రామం నందు నూతనంగా నిర్మించిన చిత్రాల ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దుగ్గెమ్మ దేవి నూతన శిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పాల్గొని నిర్వహించారు. కనేకల్ మండలంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగ కుండా రైతులు సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారిని కోరుకున్నారు . మెట్టు గోవింద్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్ రఘురామిరెడ్డి, ఎంపిటిసి వెంకటరామ్ రెడ్డి, గిరప్ప రెడ్డి,సోమిరెడ్డి, కాంట్రాక్టర్ రాజేంద్ర రెడ్డి,రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ......




**జనసేన ప్రతినిధి జూన్ 1 :** సైనిక్ పూరి లోని చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,%దీ=ూ% రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తానని , నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మామిడాల సంతోస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రావు, కోశాధికారి రవి గోలి , కృష్ణయ్య,

## నిరుపేద కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పొలిశెట్టి ఫౌండేషన్..



**(యాదాద్రి భువనగిరి జిల్లా జనసేన ప్రతినిధి జూన్ 1 )**గురువారం భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ 15 వార్డ్ కీ చెందిన కీ"శ"వానారస వినయ్ అనారోగ్యంతో బాధపడుతున్న చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు యూత్ సభ్యులు వస్తువుల అభినేయ కలకొంద శ్రీధర ప్రశత్ గౌస్.. వారి భార్యకు ఆర్థిక సహాయం ఆందిచడం జరిగినది భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# దశాబ్ది ఉత్సవాల వెబ్‌సైట్ ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల, జూన్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వెబ్‌సైట్‌ను ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గురువారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రారంభించారు. తర్వాత అధికారులతో కలిసి భోజనం చేసి, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేయనున్నారు. అంతకుముందు గంభీరావుపేట మండలం శ్రీగాధలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త రాజమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సమీకృత కలెక్టరేట్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు హాజరు కానున్నారు. మంత్రి వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఎన్నికలపై 13న సమావేశం

**గోదావరిఖని, జూన్ :** సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల కోసం ఈ నెల 13న సమావేశం నిర్వహించనున్నా రు. ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘమైన టీబీజీకేఎస్ కాలపరిమితి ఇప్పటికే ముగిసింది. ఎన్నికలు నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాలు డిమాండ్ చేయడం, కొన్ని సంఘాలు హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా ఎన్నికలు నిర్వహించేందుకు రీజినల్ లేబర్ కమిషనర్ కొంతకాలంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 13న మరోసారి సమావేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నారు.

# ప్రభుత్వ అండతో రైతుల్లో ధైర్యం...

## రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది

**చెరకు రైతుల సమస్యలు పరిష్కరించాం.. ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం..**
**బొబ్బిలి రైతుభరోసా కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ**









**జనసేన న్యూస్ విజయనగరం జూన్ 01** ....రైతులు పండించే పంటలకు మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంతో రాష్ట్రంలోని రైతుల్లో ధైర్యం ఏర్పడిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అది ప్రభుత్వ బాధ్యతగా భావించి వాటిని పరిష్కరిస్తుందన్నారు. రైతులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నది తమ ప్రభుత్వ హయాంలోనే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. వైఎస్సార్ రైతుభరోసా - పి.ఎం.కిసాన్ కింద వరుసగా ఐదో ఏడాది తొలివిడతగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేసే జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం బొబ్బిలి మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలోని 2.58 లక్షల మంది రైతులకు రూ.193.47 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి రైతుభరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో చెరకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి చక్కెర కర్మాగారం ద్వారా రావలసిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. చెరకు రైతుల సమస్యలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనులో రైతులకు అవసరమైన పెట్టుబడి సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రైతుభరోసా సహాయం అందిస్తున్నదని చెప్పారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే డైరీ వంటి రంగాల్లో రైతులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇటీవల మొక్కజొన్న మద్ధతుధర పొందడంలో సమస్యలు వస్తే ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా 5 వేల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి ఆదుకొందని చెప్పారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు చివరిలో వున్న ఎకరానికి కూడా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిల్లాలో 6.50 లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశామని చెప్పారు. శాసనసభ్యులు ఎస్.వి.చినప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తోందని, అవినీతి లేని పరిపాలనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులకు ఖరీఫ్ సీజనుకు విత్తనాల పంపిణీని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు విడుదల చేసిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మంత్రి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మునిసిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, ఆర్.డి.ఓ. శేషశైలజ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల వెంకటేశ్వరరావు, ఇంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గౌరవం కల్పించేలా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక విధానాలు



### కాకినాడ ఎంపీ వంగా గీత

**కాకినాడ, జనసేన, ప్రతినిధి, జూన్ 01:**సాగును లాభసాటిగా మార్చడంతో పాటు రైతుకు గౌరవం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక విధానాలను అమలుచేస్తోందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. వరుసగా అయిదో ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రైతులకు ఆర్థిక సహాయాన్ని, పెట్టుబడి రాయితీని అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూలు జిల్లాలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాస్థాయి కార్యక్రమం కృషిభవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్‌పర్సన్ ఎల్.ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల రైతులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయాన్ని జమచేసే కార్యక్రమంతో పాటు ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం.. కాకినాడలో ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికాశుక్లా, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులకు వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ మెగాచెక్‌లను అందజేశారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేశారు. అదే విధంగా కృషిభవన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు ప్రతిదశలోనూ అండగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని తెలిపారు. వ్యవసాయదారులు బాగుంటే దేశం బాగుంటుందని అందుకే దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందని పేర్కొన్నారు. జూన్ 1నే ఖరీఫ్‌కు నీటిని విడుదల చేసిన నేపథ్యంలో రైతులు మూడు పంటలు దిశగా వెళ్లి.. వ్యవసాయ ఫలాలను పొందాలని ఎంపీ వంగా గీత సూచించారు. లాభదాయక చిరుధాన్యాల సాగుపైనా దృష్టిసారించాలని సూచించారు.

### రైతు భరోసా-పీఎం కిసాన్ ద్వారా రూ. 131 కోట్ల లబ్ధి: కలెక్టర్ డా. కృతికా శుక్లా

వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద జిల్లాలోని 1,74,229 మంది రైతులకు దాదాపు రూ. 131 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. అదే విధంగా ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల జిల్లాలో 884 హెక్టార్లలో పంట నష్టాలకు సంబంధించి మొత్తం 1,220 మంది రైతులకు రూ. 1.33 కోట్లు పరిహారం అందించడం జరుగుతోందన్నారు. ఈ-క్రాప్ డేటా ఆధారంగా పంట నష్టాలు అంచనా వేసి వాస్తవ సాగుదారులందరికీ పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని.. లబ్ధిదారుల జాబితాలను ఆర్‌బీకేల్లో ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. ఈ-క్రాప్ డేటా ఆధారంగా పంట నష్టాలు అంచనా వేసి వాస్తవ సాగుదారులందరికీ పరిహారం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అక్టోబర్, నవంబర్‌లోని తుపాన్లకు, భారీ వర్షాలకు పంట దొరక్కుండా ముందుగానే అంటే గతేడాది నుంచి జూన్ 1నే కాలువలకు నీరు విడుదల చేయడం జరుగుతోందన్నారు. జూన్ 1నే నీటిని విడుదల చేయడం వల్ల గతేడాది ఖరీఫ్‌కు సంబంధించి సమగ్ర సాగు నీటి ప్రణాళిక అమలుతో దాదాపు 35 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లకుండా కాపాడుకోగలిగామని వివరించారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఆర్‌బీకేల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈసారి రికార్డు స్థాయిలో మద్దతు ధరకు బోండాలు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు (వీఏఏ) రైతుకు ప్రతిదశలోనూ అండగా నిలుస్తున్నారని.. అదనపు ఆదాయం లభించేలా మూడో పంట వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు.

### ఇది రైతు పక్షపాత ప్రభుత్వం: శాసనసభ్యులు కురసాల కన్నబాబు

ప్రస్తుత ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని.. వారి సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిబద్ధతతో పనిచేస్తున్నారని కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. తాను వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో ఈ పథకాలన్నీ రూపుదిద్దుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రైతు సంక్షేమం విషయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు సాధించారన్నారు. గతంలో మాదిరిగా రైతులు ఎక్కడకూ తిరగాల్సిన అవసరం లేదని దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ-క్రాప్, ఈ-కేవైసీ ద్వారా రైతుకు వివిధ పథకాల ఫలాలు నేరుగా అందుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యాన్ని సేకరిస్తూ నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము పడుతోందంటే ప్రభుత్వం రైతుల సంక్షేమం పట్ల ఎంత నిబద్ధతతో పనిచేస్తోందో అర్థం చేసుకోవచ్చని కురసాల కన్నబాబు అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, వైఎస్సార్ యంత్ర సేవ తదితర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కన్నబాబు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. సూర్యప్రకాష్‌రావు, మత్స్య అధికారి పీవీ సత్యనారాయణ, జెడ్‌పీటీసీ ఎన్.రామకృష్ణ, వివిధ ప్రాంతాల రైతులు తదితరులు హాజరయ్యారు.

# నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర హెూంశాఖ మహమ్మద్ అలీ.డిజిపి అంజన్ కుమార్.రాచకొండ కమీషనర్







## డియస్ చౌహన్.మంత్రి మల్లారెడ్డి....

**ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి**

**జనసేన ప్రతినిధి ఘట్కేసర్ జూన్ 1 :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీలో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ప్రారంభించిన హెూం మంత్రి మహమ్మద్ అలీ,కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి,డిజిపి అంజనీ కుమార్,రాచకొండ సిపి దేవేంద్ర సింగ్ చౌహన్, పలువురు పోలీస్ సిబ్బంది తో కలిసి తాత్కాలిక పోలీస్ స్టేషన్లో ప్రారంభించారు,మంత్రి మల్లరెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాకు కొత్తగా తొమ్మిది పోలీసు స్టేషన్లు మంజూరు చేసిన హెూంమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు,అలాగే కలెక్టర్ తో చెప్పి పోలీసు స్టేషన్ కి స్థలం ఇప్పిస్తాం అని ఇన్ఫోసిస్ వారు కొత్త పోలీసు స్టేషన్ కట్టిస్తాము అని అన్నారు,కొత్త పోలీసు స్టేషన్ లో జిమ్ ఏర్పాటు చేయాలి,ఎందుకు అంటే బొర్ర ఉన్న పోలీసు సిబ్బందికి ప్రమోషన్స్ ఇవ్వద్దు అని అన్నారు.మన దగ్గర ఉన్న పోలీసు స్టేషన్లు ఐటి కార్యాలయం గా ఉన్నట్టు పోలీసు స్టేషన్లు ఉన్నాయి అని అన్నారు,బొజ్జ ఉన్న పోలీసులకు ప్రమోషన్లు ఇవ్వొద్దని తెలంగాణ హెూం మంత్రి మొహమూద్ అలీ,డీజీపీ అంజనీ కుమార్ లను మంత్రి మల్లారెడ్డి కోరారు. పోలీసులు ఫిట్ నెస్ పెంచుకోవడానికి పోలీస్ స్టేషన్లలోనే జిమ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు, తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ ప్రస్తుతం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, మన పోలీసులు బాగా పని చేస్తున్నారని,కేసులను తొందరగా పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు,పోలీసులు తమ మాదిరి మంచి ఫిట్ గా ఉండాలని చెప్పారు,పోలీసులను చూస్తే దొంగలు భయపడిపోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి,ఘట్కేసర్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ రెడ్డి నాయక్, పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# దేశానికి దారిదీపం.. తెలంగాణ

**హైదరాబాద్, జూన్ :** ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రాన్ని.. ఎన్నో కుట్రలు, మరెన్నో కుతంత్రాలను చేదించి అత్యద్భుత తెలంగాణగా ఆవిష్కరించుకొన్నామని సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం దేశానికి గమ్య నిర్దేశం చేసే స్థాయికి చేరిందని, దారిదీపంగా మారిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భమని తెలిపారు. జూన్ 2న (శుక్రవారం) రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు పదో రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజలకు సంతోషకరమైన రోజని, వాడవాడలా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. యాదిలో నాటి కష్టాలుతెలంగాణ రాష్ట్రం పదో వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాట క్రమంలో తాను ఎదుర్కొన్న కష్టాలను, అవమానాలను, అధిగమించిన అడ్డంకులను సీఎం కేసీఆర్ యాది చేసుకొన్నారు. రాష్ట్ర ఏర్పాటు దిశగా తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తిచేస్తూ, ప్రజలను మమేకం చేస్తూ, మలిదశ ఉద్యమాన్ని పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య పోరాటం దిశగా మలిపిన తీరును గుర్తు చేసుకొన్నారు. తెలంగాణవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, వేలాది సభలను నిర్వహిస్తూ, సబ్బండ వృత్తులను సకల జనులను సమీకరిస్తూ, సమన్వయ పరుస్తూ ముందుకు సాగిన తీరును నెమరువేసుకొన్నారు. అందరి భాగస్వామ్యం, సహకారంతో, శాంతియుత పద్ధతిలో పోరాటం కొనసాగించి, కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన మొత్తం ప్రక్రియను, ఈ క్రమంలో సహకరించిన వారందరినీ సీఎం కేసీఆర్ మరోసారి యాది చేసుకొన్నారు. 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే పంథాను అనుసరించి నిర్దిష్ట కార్యాచరణతో విజయతీరాలకు చేరిన మొత్తం ఉద్యమ ప్రస్థానాన్ని సీఎం స్మరించుకొన్నారు.



### 'తెలంగాణ మాడల్'ను కోరుకొంటున్న దేశం

సరిగ్గా తొమ్మిదేండ్ల క్రితం 2014 జూన్ 2న దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ.. అనుమానాలను పటాపంచలు చేస్తూ, బాలారిష్టాలను, ప్రత్యర్థుల కుయుక్తులను దాటుకొని నిలదొక్కుకోవడం అత్యద్భుతమని సీఎం అన్నారు. ఒకప్పుడు వెనకబాటుకు గురైన తెలంగాణ%ొా% నేడు సమస్త రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి, ప్రజలందరి భాగస్వామ్యంతో తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ఇప్పుడు దేశం మొత్తం 'తెలంగాణ మాడల్'ను కోరుకొంటున్నదని, తెలంగాణ తరహా పాలన కావాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారని, ఈ దిశగా దేశ ప్రజలందరి ఆదరాభిమానాలను చూరగొనడం తెలంగాణ ప్రజలు సాధించిన ఘన విజయమని సీఎం పేరొన్నారు.

### పండుగలా దశాబ్ది వేడుకలు

వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు, విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థికం తదితర సమస్త రంగాల్లో తెలంగాణ గుణాత్మక అభివృద్ధి సాధిస్తూ, మహెూజ్వల స్థితికి చేరుకొన్నదని సీఎం కేసీఆర్ తెలిపారు.

# మే నెల ఉత్పత్తి కార్యక్రమాలు

**సింగరేణి జనసేన ప్రతినిధి జూన్ 1** :కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం మే నెలకు కొత్తగూడెంఏరియా కు నిర్దేశించబడిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.53 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 114% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు 20.27 లక్షల టన్నులకు గాను 22.90 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని మార్చి నెలలో రోడ్డు రైల్ ద్వారా 13.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు 22.90 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 505 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి 55 మంధికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. ప్రియతమ ముఖ్య మంత్రి ఆదేశానుసారం 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 373 దరఖాస్తులకు గాను 352 మంది మంజూరు పత్రాలు అందచేశామని, మిగిలిన 21 సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని




తెలిపారు. అదే విధముగా10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు తీసుకొన్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మే నెలలో 89 మందికి జూన్ నెల జీతం తొ చెల్లించటం జరుగుతున్నది మిగిలిన వారికి సరైన పత్రాలు సమర్పించినచో జూలై నెల జీతం తో ఇవ్వటం జరుగుతుంది అని తెలియచేశారు.ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంధర్భముగా 05.06.2023 న సత్తుపల్లి నందు గల జేవిఆర్ఓసిన డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనముగా నిర్వహించు చున్నామని అదే విధముగా సింగరేణి అధ్బుత ప్రగతి పుస్తక ఆవిష్కరణ, సంస్కృతిక కార్యక్రమాలు, కారుణ్య నియామక పత్రాలు అందచేయటం, 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు ఇంటి రుణం పై వడ్డీ కి చెక్కులను అందచేయటం ఐఐటిఇ/ఐఐఎం లలో చదివే ఉద్యోగుల పిల్లలకు ఫీజు చెక్కులను అందచేయటం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిఎం జక్కం రమేష్ తో పాటు ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, ఏజిదఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం(ఐఈ) యోహన్, పిఓ వికేఓసి శ్రీరమేష్, పివికే-5 ఏజెంట్ బి.రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్య నాయక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, సీనియర్ పిఓ లు సుధాకర్, ఎం.మురళి, కొ ఆర్డినేటర్ సాగర్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

## టి జి యు జి సెట్ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు కౌన్సిలింగ్: ప్రిన్సిపాల్ రాజేశ్వరి



**కొత్తగూడెం జనసేన ప్రతినిధి జూన్ 1** : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెం నందు 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సర ప్రవేశాలకు టీజీ యు జి సెట్ పరీక్ష ద్వారా మొదటి దఫా లో ఎంపికైన విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి బి. రాజేశ్వరి తెలిపారు . కౌన్సిలింగ్ లో అర్హత సాధించిన విద్యార్థినులు తీసుకురావలసిన ధ్రువపత్రాలు పదవ తరగతి మార్కులమేమో,ఇంటర్ మార్కుల మెమో,టీజీ యూజీ సెట్ హాల్ టికెట్ ,కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు,ఐదు నుంచి 10వ తరగతి వరకు చదివిన అన్ని స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు,బోనఫైడ్ సర్టిఫికెట్స్ ,పాస్పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరు కావలసిందిగా ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలియజేసినారు.

# అమలు చేయలేని అధికారం ఎందుకు

అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు కలెక్టర్ అయిన స్పందించి చర్యలు చేపడితే బాగుంటుంది.
యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్న చూస్తున్న అధికారులు

**చుంచుపల్లి జనసేన ప్రతినిధి జూన్ 1** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీలో పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు వాటికి వత్తాను.పలుకుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు. బైపాస్ రోడ్డులో గత నెల నుండి అక్రమ నిర్మాణాలు పై అనేక పత్రికలలో ప్రచురించినప్పటికీ నిర్మాణాలు మాత్రం తుదిమెరుగులు దిద్దుకుంటు పరుగులు పెడుతున్నాయి. చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న మండలాధికారులు.. అధికారుల తీరును వారు అక్రమ నిర్మాణాలకు ఎంతగా ప్రోత్సహిస్తున్నారు అర్థమవుతుంది. గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టవద్దని కనీసం బోర్డు కూడా పెట్టలేని నిస్సహాయ స్థితిలో అధికారులు ఉండడం సిగ్గుచేటు. ఎంత పెద్ద పనైనా చాలా ఇష్టంగా అధికారుల అండదండలతో పూర్తి చేసుకుంటున్న అక్రమ నిర్మాణదారులు. ఎవరేమైనా అడుగుతే మాకు అన్ని అనుమతులు అధికారులు ఇచ్చారు మీరేంటి అడిగేదని బెదిరింపులు..1/70 యాక్టు అమలున్నప్పటికీ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ దానిని



ధిక్కరిస్తూ అధికారుల అండదండలతో ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో అక్రమ నిర్మాణాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల వల్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీలలో ప్రథమ పౌరులు గిరిజనులు కానీ గిరిజనేతరులు అక్రమ కట్టడాలు కట్టడం వెనుక మరి ఎవరు ఉంటున్నారు.1/70 యాక్ట్ కరెక్ట్ గా అమలు చేయాలని గిరిజనులు అంటుంటారు. అక్రమ కట్టడాలకు ఎలా సహకరిస్తున్నారు అని ప్రజలు నిలదీస్తున్నారు. అక్రమ కట్టడాలపై కంటి తుడుపు చర్యగా నోటీసులు అందజేయడం తప్ప చేసేదేం లేక కిందిస్థాయి సిబ్బంది మౌనము ఉండక తప్పడం లేదు. అసలు ఎంతవరకు అధికారాలు ఉన్నాయి. నోటీసులు ఇవ్వడమేనా లేక అక్రమ



కట్టడాలను కూల్చివేసే అధికారం అధికారులకు లేదంటారా.. లేక అధికారులు ఒత్తిడి ద్వారా కిందిస్థాయి సిబ్బంది ఏమి చేయలేక మౌనం వహిస్తున్నారా?. ఏదిఏమైనప్పటికీ అక్రమ కట్టడాలను కూల్చివేయవలసిందిగా ప్రజలు చర్చించుకుంటున్నారు బైపాస్ రోడ్డు పక్కన అతిపెద్ద భవనం అంతస్తు నిర్మాణం ఎన్ని పేపర్లలో ప్రచురించినప్పటికీ నిర్మాణం మాత్రం పూర్తి కావస్తుంది చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇలా జరగడానికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలని చట్టాలు వారికి చుట్టాలు కావని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు కోరుతున్నారు. కనీసం జిల్లా కలెక్టర్ అయిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే బావుంటుందని ప్రజలు కోరుతున్నారు.

## భారతరత్నతో ఎన్టీఆర్ ను గౌరవించాలి



అభిమానినీ సన్మానించిన నేతలు.

**వనపర్తి జనసేన ప్రతినిధి జూన్ 1** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు భారతరత్న అవార్డును ప్రకటించి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు గురువారం ఎన్టీఆర్ అభిమాని మెకానిక్ శీను శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు స్ఫూర్తితో శత జయంతి వేడుకలు జరపడం హర్షనీయమని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్వహించడం పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య యాదవ్ అచ్యుత రామారావు నందిమల్ల అశోక్ రవి యాదవ్ సయ్యద్ జమీల్ దస్తగిరి గౌస్ రమేష్ వహీద్ శ్రీను చిన్నయ్య యాదవ్ ఖాదర్ శంకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## దిగ్విజయంగా సమ్మర్ యోగా క్యాంప్



యోగ ట్రైనర్ కొచ్చర్ల కమల రాణి

**చుంచుపల్లి జనసేన ప్రతినిధి జూన్ 1** : జిల్లా యువజన క్రీడల ఆధ్వర్యంలో గత నెల రోజులుగా చుంచుపల్లి మండలంలో యోగా ట్రైనర్ కొచ్చర్ల కమలారని ఆధ్వర్యంలో యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ 30 రోజులు యోగ నేర్చుకున్న సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా నేర్చుకున్న ప్రతి ఒక్కరికి డివైస్ ఓ సీతారాం సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ నేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని యోగ నేర్చుకున్న 40 మందిని ట్రైనర్ కొచ్చర్ల కమలా రాణిని అభినందించిన జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం అభినందించారు. ఈ సందర్భంగా యోగ నేర్చుకున్న పిల్లలు వారి తల్లిదండ్రులు యోగ టీచర్ ని అభినందించడం జరిగింది.

# దశాబ్ది ఉత్సవాల్లోనైనా ఆదరించండి

1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల విజ్ఞప్తి

**ఖమ్మం, జనసేన ప్రతినిధి జూన్ 1** : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కొరకు పోరాడి జైలు జీవితం గడిపి నేడు వృద్ధాప్య దశలో ఇబ్బందులు పడుతున్న 1969 తొలి తెలంగాణ ఉద్యమకారులమైన మమ్ములను తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలోనైన ఆదరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి సర్వం కోల్పోయి వృద్ధాప్య దశలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2015లో 50మందిని 1969 ఉద్యమకారులుగా గుర్తించి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా సన్మానం చేశారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వపరంగా మాకు ఎటువంటి సహకారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 2 నుండి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది




ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో తొలి ఉద్యమకారులుగా ఉన్న మాకు పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ లు, రైలు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య రక్షణ సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోయ వెంకటనారాయణ, కల్వకుంట్ల హనుమంతరావు, కొండ మనోహర్, గట్టు మోహన్ రావు, పసుపులేటి కృష్ణమూర్తి, ప్రకాష్ రావు, నరసయ్య, కూరపాటి కృష్ణమూర్తి, తప్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహెూత్సవములో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి దంపతులు

**దేవరకద్ర, కొత్తకోట జనసేన ప్రతినిధి జూన్ 1** : కొత్తకోట మండలం రామకృష్ణ పురం గ్రామంలో గురువారము పూజారులు మంత్రుచ్చరణ లతో వైభోగంగా నిర్వహించారు. బొడ్రాయి, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్




జిల్లా కాంగ్రెస్ గౌని మధుసూదన్ రెడ్డి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు పాల్గొని బొడ్రాయి ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించారు.


## డబుల్ బెడ్రూమ్స్ ఇల్లు మంజూరు చేయాలని: తాసిల్దార్ స్వర్ణారాజుకు వినతి



**చిన్న చింతకుంట జనసేన ప్రతినిధి జూన్ 1** : చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామములో మాకు గతంలో సర్వే నెంబర్ 163/2 నుంచి 5 వరకు ప్రభుత్వం దాదాపు 150 మందికి ఇండ్లు కట్టుకోవడానికి ఉచితంగా స్థలాలు ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి మేము కూడా ఇప్పటి వరకు మాకు కేటాయించిన ప్లాట్లలో ఇండ్లు కట్టుకోవడానికి కరెంట్ , నీటి సౌకర్యం కల్పించాలని గతం నుంచి ఎమ్మెల్యే కు అధికారులకు అడగడం జరిగింది అన్నారు. మా గ్రామ పక్కనే ఉన్న కురుమూర్తి గ్రామంలో ఎమ్మెల్యే 140 ఇండ్లు ప్రభుత్వం కట్టించింది. ఇండ్లు నిర్మాణం చేసి ఇండ్లలోకి పంపించారు. ఆ అవకాశం మాకు కూడా మా ప్లాట్ల లో కల్పించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం మాకు కేటాయించిన మా ప్లాట్లను పట్టా ప్రకారం మాకే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్లాట్ల లోనే డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా మంజూరు చేయించగలరని తాసిల్దార్ సువర్ణ రాజు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో స్పృహ తప్పిపోయిన వ్యక్తిని కాపాడిన కాంగ్రెస్ వాకిటి శ్రీహరి

**దేవరకద్ర ,మదనపురం జనసేన ప్రతినిధి జూన్ 1** :మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు నారాయణపేట జిల్లా వాకిటి శ్రీహరి. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లాలోని ఒక కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వస్తున్న సందర్భంలో వనపర్తి జిల్లా మదనాపురం మండలం రైల్వే గేట్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో రోడ్డుపై స్పృహ కోల్పోయి పడి ఉన్న బాధితుని గమనించి, వెంటనే సి ఆర్ పి ప్రథమ చికిత్స చేసి ఆ బాధితున్ని స్పృహలోకి వచ్చేటట్టు ప్రయత్నించి అతన్ని తన సొంత వాహనంలో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఒక నిండు ప్రాణాన్ని సరైన సమయంలో కాపాడి బాధిత కుటుంబానికి సమాచారాన్ని చేరవేసి బాధిత కుటుంబంలో ఒక ప్రాణాన్ని కాపాడినందుకు ఆ కుటుంబం వారు శ్రీహరి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు మనకెందుకులే మన వారు కాదు కదా మనకెందుకులే



మరి పోలీసు వాళ్ళతో ఇబ్బందులు అని ఎవ్వరూ ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ముందుకు రావడం లేదు అన్నారు. దయచేసి ప్రతి ఒక్కరితో విజ్ఞప్తి చేస్తూ ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినప్పుడు మరీ ముఖ్యంగా యువత సహాయ చర్యలు చేపట్టి ఒక ప్రాణాన్ని కాపాడడంలో మీ యొక్క ఔన్నత్యాన్ని చాటుకోవాలని సమాజంలోని యువతను అభ్యర్థించడం జరిగింది. శ్రీహరి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పలు విహ మహెూత్సవంలో పాల్గొన్న: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట జనసేన ప్రతినిధి జూన్ 1** : చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామ ఎం బి హెర్మోన్ చర్చ్ లో కాంగ్రెస్ వార్డ్ మెంబర్ సురేష్ కుమార్ సోదరుడి వివాహానికి ,ఫర్దీపూర్ గ్రామంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులనకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి. డి సి సి వెంట నియోజకవర్గం మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

**నారాయణపేట జనసేన ప్రతినిధి జూన్ 1** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు గురువారం వనపర్తి జిల్లాలోని ఒక కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఉండగా వనపర్తి రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గృహ కోల్పోయి ఉండటం గమనించిన ఆయన వెంటనే సి ఆర్ పి ప్రథమ చికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడంతో పూర్తిగా కోల్పోవడం జరిగింది ప్రాణాలు కాపాడిన ఆయనకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న వ్యక్తులను కాపాడం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని కోరారు. నిత్యం ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని కానీ ప్రమాదాలు .

## కలెక్టర్ నూతన భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**నారాయణపేట జనసేన ప్రతినిధి జూన్ 1** సింగారం గేటు సమీపంలో 23 ఎకరాలలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని రంగులతో పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ మయాం క్ మిత్తల్ తో కలిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనాన్ని నాణ్యతతో వెంటనే పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు కూలీల సంఖ్యను పెంచి త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు రాములు తదితరులు పాల్గొన్నారు

# హాట్ లుక్స్‌తో నిధి అగర్వాల్!



నిధి అగర్వాల్ బోల్డ్ సెల్ఫీతో రెచ్చగొడుతుంది.తన పెదాలు దగ్గరగా చూపిస్తూ కవ్వింపు చర్యలకు అయితే పాల్పడింది. నిధి లేటెస్ట్ ఫోటోలు బాగా వైరల్ అవుతున్నాయి.పేరుకు తగ్గట్లే అందాలు నిలువెత్తు అందాల నిధిలా అయితే ఉంటుంది నిధి అగర్వాల్. ఈ హాట్ బ్యూటీ క్రేజీ సెల్ఫీతో మరింత వేడిని పెంచేసింది. నిధి దెబ్బకు సోషల్ మీడియా కూడా షేక్ అవుతుంది. కుర్రాళ్లు కొంటె కామెంట్స్ కూడా చేస్తున్నారు. మరో వైపు నిధి అగర్వాల్ వరుస ఫ్లాప్స్ ఆమెను ఇబ్బంది పెడుతున్నాయి.. 2022లో ఆమె 'హీరో' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సంక్రాంతి కానుకగా విడుదలైన హీరో కాస్త పర్వాలేదు అనిపించుకుంది. మహేష్ మేనల్లుడు అశోక్ గల్లా ఈ మూవీతో హీరోగా అయితే పరిచయమయ్యాడు. కమర్షియల్ గా సక్సెస్ కాకపోవడంతో మరో ఫ్లాప్ ఆమె ఖాతాలో వచ్చి చేరింది.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ లో తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు చిత్రంలో నిధి అగర్వాల్ నటిస్తోందని తెలుస్తుంది.ఈ చిత్రంలో నిధి అగర్వాల్ పాత్ర ఎంతో ప్రత్యేకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. చిత్రీకరణ జరుపుకుంటున్న హరి హర వీరమల్లు అంతకంతకూ కూడా ఆలస్యం అవుతుంది. వచ్చే ఏడాది అయితే విడుదల కావచ్చు.నిధి అగర్వాల్ ఆశలన్నీ కూడా హరి హర వీరమల్లు మీద పెట్టుకుంది. పాన్ ఇండియా చిత్రంగా హరి హర వీరమల్లు విడుదల చేయనున్నారని సమాచారం.. హరి హర వీరమల్లు హిట్ టాక్ తెచ్చుకుంటే నిధి కెరీర్ కి ఎంతో ప్లస్ అవుతుంది. ఈ మూవీలో మరో హీరోయిన్ గా నోరా ఫతేహి కూడా నటిస్తున్నారు. హరి హర వీరమల్లుతో పాటు ఓ తమిళ చిత్రంలో నిధి నటిస్తున్నారని సమాచారం.. ఈ మూవీ చిత్రీకరణ కూడా జరుపుకుంటుంది. ఇక 2021లో నిధి ఈశ్వరన్, భూమి అనే రెండు తమిళ చిత్రాలు కూడా చేసింది.ఆ రెండు ఆమెకు బ్రేక్ అయితే ఇవ్వలేదు



## మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్!?

గత ఏడాది నుంచి టాలీవుడ్ లో యంగ్ బ్యూటీ కృతి శెట్టి వరుస షాకులు తగులుతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ఆరంభంలో మంచి జోరు చూపించిన ఈ భామకు ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపులు పడుతున్నాయి.రీసెంట్గా కస్టడీ మూవీతో కృతి శెట్టి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ ఆమెకు నిరాశే ఎదురయింది. దీంతో టాలీవుడ్ పై ఫోకస్ తగ్గించిన కృతి శెట్టి.. కోలీవుడ్ లో స్పీడ్ పెంచుతుంది. అక్కడ వరుస ప్రాజెక్టులకు కమిట్ అవుతోంది. వెంకట ప్రభు, విజయ్ దళపతి కాంబోలో ఓ ప్రాజెక్టు సెట్ అయ్యింది. అయితే ఈ చిత్రంలో కృతి శెట్టి ఒక హీరోయిన్ గా ఎంపిక అయిందని వార్తలు వస్తున్నాయి. అలాగే కోలీవుడ్ స్టార్ కార్తీతో జతకట్టే అవకాశం కృతి శెట్టి అందుకుందని అంటున్నారు. తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్ కు ఈ అందాల భామ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని టాక్ నడుస్తోంది. హీరో విశాల్ తో బేబమ్మ ఓ సినిమా చేయబోతోందట. డైరెక్టర్ పాండిరాజ, విశాల్ కాంబోలో ఇంతకుముందు వచ్చిన కథాకళి చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. మళ్ళీ వీరిద్దరి కలయికలో ఓ సినిమా రాబోతోంది. వచ్చే నెలలోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే ఈ చిత్రంలో విశాల్ కు జోడీగా కృతిని సంప్రదించగా.. ఆమె వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి.

## అప్పుడు రకుల్ ప్రీతిసింగ్ ఇప్పుడు?

తెలుగు సినీ ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ సైతం ఎంట్రీ ఇస్తున్నారు.అందులో కేవలం కొంతమంది మాత్రమే సక్సెస్ అవుతున్నారు. మరి కొంతమంది ఫెయిల్యూర్ గా మిగిలారు. అలాంటి వారిలో హీరోయిన్ఈషా రెబ్బా కూడా ఒకరు.. అంతకుముందు ఆ తర్వాత అనే చిత్రంతో మొదటిసారిగా తెలుగు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ తెలుగు అమ్మాయి కావడంతో ఈ అమ్మడుకు సరైన ఆదరణ లభించలేదని చెప్పవచ్చు. అడప దడపా సినిమాలలో నటిస్తున్న పెద్దగా సక్సెస్ కాలేకపోతోంది. కానీ అందాలు వలకబోయడంలో మాత్రం ఇతర హీరోయిన్లకు దీటుగానే చేస్తూ ఉంటుంది.ఇక సినిమా అవకాశాలు తగ్గుతూ ఉండడంతో ప్రస్తుతం పలు వెబ్ సిరీస్లలో నటిస్తూ పలు బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరిస్తోంది. సోషల్ మీడియాలో తరచు తన గ్లామర్ ఫోటోలను సైతం షేర్ చేస్తూ కుర్రకారులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటుంది. ఇప్పుడు తాజాగా ఈ అమ్మడు పైన పలువురు నేటిజన్ల సైతం ట్రోలింగ్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అదేమిటంటే ఆన్లైన్ రమ్మీ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఈషా రెబ్బా ఉండడంతో నేటిజెన్లను ఇమెను ట్రోల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే గతంలో ఇలాంటి వాటికి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించిన రకుల్ ప్రీతిసింగ్ కూడా ఇలాంటి దుస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. యువతను చెడుదారులకు పట్టించే వాటిని సపోర్ట్ చేస్తున్నట్లుగా వీరిని ట్రోల్ చేస్తున్నట్లు సమాచారం. ఎన్నో చిత్రాలలో నటించిన పెద్దగా కలిసి రాలేదు ఈ ముద్దుగుమ్మకు ముఖ్యంగా సెకండ్ హీరోయిన్గా గ్లామర్ పాత్రలలో నటించిన వాటిని రిజెక్ట్ చేయడంతో పాటు తన పాత్రకు ప్రాధాన్యత ఉండే సినిమాలలోనే నటిస్తోంది. ప్రస్తుతం అడపదడపా సినిమాలలో నటిస్తున్న ఈషా రెబ్బా సోషల్ మీడియాలో తరచూ యాక్టివ్ గా ఉంటూ తన అందాలను ప్రదర్శిస్తూ పలు సినిమా అప్డేట్లను సైతం తెలియజేస్తూ ఉంటుంది.





## అప్పుడు ఎలాంటి హడావిడి లేదు!

తమిళ , తెలుగు సినిమాఇండస్ట్రీ లో నటుడుగా తనకంటూ ఒక మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో ఒకరు అయినటువంటి సిద్ధార్థ్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు.ఇది ఇలా ఉంటే ఈ నటుడు ఇప్పటికే ఎన్నో తెలుగు మూవీ లలో నటించాడు. అందులో భాగంగా ఈ నటుడు నటించిన కొన్ని సినిమాలు బాక్స్ ఆఫీస్ దగ్గర భారీ బ్లాక్ బాస్టర్ విజయాలను అందుకున్నాయి. అలా ఈ నటుడి కెరియర్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర భారీ బ్లాక్ బాస్టర్ విజయం సాధించిన సినిమాలలో బొమ్మరిల్లు మూవీ ఒకటి.ఈ సినిమాలో జెనీలియా హీరోయిన్ గా నటించగా ... బొమ్మరిల్లు భాస్కర్ ఈ మూవీ కి దర్శకత్వం వహించాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. ఈ మూవీ అద్భుతమైన విజయం సాధించింది. ఈ సినిమాతో సిద్ధార్థ్ క్రేజ్ తెలుగు సినిమాఇండస్ట్రీ లో అమాంతం పెరిగిపోయింది. ఇది ఇలా ఉంటే తాజాగా సిద్ధార్థ్ ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నాడు. ఆ ఇంటర్వ్యూలో భాగంగా ఈ నటుడు కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చాడు. తాజా ఇంటర్వ్యూలో భాగంగా సిద్ధార్థ్ మాట్లాడుతూ ... బొమ్మరిల్లు మూవీ ని నేను ... తారక్ , మహేష్ కలిసి చూసాం. అప్పుడు ఎలాంటి హడావిడి లేదు. కానీ ఇప్పుడు అలా జరగడం చాలా కష్టం. ఎందుకంటే హీరోలు కలుస్తున్నారు అంటే వందల మంది మైకులు పట్టుకుని వచ్చేస్తున్నారు. దానికి పొలిటికల్ కెరియర్ ను యాడ్ చేస్తున్నారు. ఈ తలనొప్పి ఎందుకు అని చాలా మంది హీరోలు కలవడం లేదు అని తాజా ఇంటర్వ్యూలో భాగంగా సిద్ధార్థ్ చెప్పుకొచ్చాడు. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ హీరో నటించిన టక్కర్ అనే మూవీ లో హీరోగా నటించాడు. ఈ మూవీ జూన్ 9 వ తేదీన థియేటర్ లలో విడుదల కానుంది.

Printed, Published Owned by : Palika Venubabu # 3-68, Old Gaigolupadu, Ramanayyapeta, Kakinada Rural - 533005, East Godavari District, A.P.
Printed at : Jayabheri Offset Printers, # 3-68, Old Gaigolupadu Village, Ramanayyapeta, Kakinada Rural - 533005, East Godavari District, A.P.
RNI/APTEL/2014/59326. Editor : Palika Venubabu, Cell No. 79890 16571, Cheif Editor : G. Bujjibabu, Cell No. 86399 15657.